17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 19 ఏప్రిల్ 2024 | పేజీలు 12

## జగన్ మళ్లీ వస్తే
# రాష్ట్రం అధోగతి

**రాష్ట్రానికి దిశా దశ మార్చే నాయకుడు చంద్రబాబు**

**చంద్రబాబు మాత్రమే ఈ రాష్ట్రాన్ని కాపాడగలరు**

**రామగిరి మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పరిటాల సునీత**

**ప్రచారంలో పాల్గొన్న పార్లమెంట్ అభ్యర్థి పార్థసారధి**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వనాశనం అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలో గురువారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంతిమర్రి పంచాయతీలోని పెనుబోలు, కలికివాండ్లపల్లి, గంతిమర్రి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం సాగింది. ఈ ప్రచారంలో పార్ల మెంట్ అభ్యర్థి పార్థసారధి కూడా పాల్గొన్నారు. గ్రామాల్లో వారికి అనూహ్య స్పందన కనిపించింది. ఎక్కడిక్కడ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా సునీత గ్రామాల్లో టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు. వైసీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో మీరు తీసుకునే నిర్ణయం మీదనే మీ గ్రామాభివృద్ధి అలాగే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే

మిగతా 4లో

## కాంగ్రెస్ పార్టీతోనే
# రాష్ట్ర అభివృద్ధి..!



**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి**

**రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గడిచిన పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, ఆ నష్టాన్ని పూడ్చుకోవాలంటే కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడవలసిందేనని, అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టవలసి వున్నదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.**

04

మడకశిర మేజర్ న్యూస్

గురువారం మడకశిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో న్యాయ సేవ యాత్ర కార్యక్రమాన్ని అమరాపురం బస్టాండ్ లోని వైయస్సార్ సర్కిల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజల ను ఉద్దేశించి షర్మిలారెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం ఎన్నికల్లో ఒక్క సారి అధికారం ఇవ్వం డంటా ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రజలలో తిరగకుండా ప్రజా సమస్యల

## కేతిరెడ్డి ఇసుక, కంకర, మట్టి
# అమ్ముకోవడంలో బిజీ

**ఎన్డిఏ ధర్మవరం అభ్యర్థి సత్యకుమార్ యాదవ్**



- **దోచేసిన సొమ్మును కౌంటింగ్ చేసుకోవడానికి సమయం గడిచి పోయింది**
- **మిగిలిన సమయం పేకాట క్లబ్ కి సరిపోతుంది**
- **సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా**

**ధర్మవరం మేజర్ న్యూస్:** పాపం... ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డికి కంకర, ఇసుక,సోలార్, కొండల తవ్వి మట్టిని అమ్ముకో వడం లో చాలా బిజీగా ఉంటా డని అందుకే నియోజకవర్గ సమస్యలను పట్టించుకోలేని పరిస్థితిలో ఉండిపోయారని ఎన్ డి ఏ అసెంబ్లీ బిజెపి ధర్మవరం అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ఆయన పైతీవ్రస్థాయిలో విరుచు కుపడ్డాడు. గురువారం పుట్లమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో చేనేత ప్రముఖుడు వైసిపి చేనేత వర్గం రాష్ట్ర నాయకులు నాగేష్ బిజెపిలో చేరారు. గిర్రాజు నగేష్కు,సత్య కుమార్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ డమే కాకుండా ఆయనఅవినీతిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేతిరెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసిన 10 ఏళ్లలో ఐదు కోట్ల నుంచి రూ.5000 కోట్లకు అభివృద్ధి చెందాడు తప్ప ధర్మవరాన్ని మాత్రం పూర్తిగా నాశనం చేశార ని ఆయన విమర్శించారు. పాపం కేతిరెడ్డి రోజు బిజీ బిజీగా ఉంటాడని

మిగతా 3లో

## రాష్ట్ర భవిష్యత్తుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి
# కీలకం

**వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మైనార్టీ నాయకులు హీరాపురం ఫయాజ్ బాషా**

**రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తును ఆదరించండి**

**ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి మరోసారి జగనన్నను ఆశీర్వదించండి**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలకమని రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్ భాష పిలుపునిచ్చారు. తాడిపత్రి పట్టణంలోని మెయిన్ బజార్, గర్ల్స్ హై స్కూల్, ఏటిగడ్డ పాలెం ప్రాంతాలలో గురువారం పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డులో ఆయన పర్యటిస్తూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరింత అభివృద్ధి కోసం, సంక్షేమ పాలన రావాలం టే మరొకసారి జగనన్న గెలిపించుకోవాలని

మిగతా 4లో



## ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా
# విజయం మావైపే!

**ఎన్నికల ప్రచారంలో సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**

**కదిరి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు జగన్మోహన్ రెడ్డి పట్ల కుయుక్తులు పన్నుతూ కుట్రాలకు పాల్పడుతూ రాజకీ యాలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలందరూ క్షుణ్ణంగా గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ దే మళ్లీ విజయమని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఏమాత్రం లేని ప్రతి పక్షాల కుతంత్రాలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు సైతం పిలుపునిచ్చారు. గురువారం కదిరి పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ కృపాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన గడపగడపకు ఎన్నికల ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓట్లను అభ్యర్థిస్తున్న స్థానికులతో ఆయన మాట్లా డుతూ కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేని తనంతో అవాకులు, చవాకులు పేలుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర ప్రజలను మోసం చేయ డానికి

మిగతా 2లో

## శ్రీరామనవమి రథోత్సవంలో పాల్గొన్న
## ఎమ్మెల్యే కాపు ఆయన సతీమణి కాపు భారతి

**కళ్యాణదుర్గం/అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాయదుర్గం ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి కాపు భారతి శ్రీరామ నవమి రథోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలం గుండిగానపల్లి గ్రామంలో శ్రీరామనవమి రథోత్సవ ఉత్సవ కార్యక్రమంలో కాపు దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని, గుండి గానపల్లి గ్రామ ప్రజలతో కలసి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో ఎక్కడ ఉన్న మా కుటుంబ సమేతంగా మా ఆత్మీయులు, నా చిన్ననాటి విద్యాభ్యాసం చేసిన ఈ గ్రామంలో బంధువులు ప్రజలతో కలిసి



ప్రతి సంవత్సరం స్వామివారి సేవా కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అనంతరం వేపులపర్తి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి జాతర లో పూలతేరు కార్యక్రమంలో హాజరై ఆలయంలో హెూమం, పూజ, పూర్ణాహుతి తదితర స్వామివారికి ప్రత్యేక పూజలు షాపు దంపతులు నిర్వహించారు. రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాపు రామచంద్ర రెడ్డి దంపతులకు గుండి గానపల్లి వేపులుపర్తి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు.

## కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలి



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని జెసి పవన్ రెడ్డి నివాసంలో టీడీపీ కూటమిఎమ్మెల్యే ఎంపి అభ్యర్థులను ప్రతి కార్యకర్త జెసి కుటుంబం అభిమానులు కష్టపడి పనిచేసి నారా చంద్రబాబు ను ముఖ్యమంత్రి గా చేసుకోవాలని మన ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని జెసి పవన్ రెడ్డి పిలుపును ఇవ్వడం జరిగినది. ఈకార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మినారాయణ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్, రైతు విభాగము రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ కార్పొరేటర్ జనబలం బాబా, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్ తెలుగు యువత నగర అధ్యక్షుడు లింగారెడ్డి రామకృష్ణారెడ్డి జై ప్రకాష్ హేమంత్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

## పయ్యావుల కేశవ్ తరపున తొలి నామినేషన్ దాఖలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా, బిజెపి, జనసేన కూటమి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తరపున ఆయన సతీమణి పయ్యావుల హేమలత తొలి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గురువారం ఉదయం పయ్యావుల తనయుడు పయ్యావుల విజయ్ సింహా, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి పయ్యావుల హేమలత ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం పూర్తి వివరాలతో నింపిన నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల అధికారి కేతన్ గార్గ్ కు అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి వివాదాలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగం చేసుకుని, ప్రజాస్వామ్య పరిరక్షణ తమ వంతు బాధ్యతగా భావించాలని స్వీప్ నోడల్ అధికారి ఏపిఎం రామ్మోహన్, ఎంపీడీవో అమృత్ రాజ్, ఈవో ఆర్ డి పి. చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఓటర్లకు చైతన్యం కలిగించడానికి స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటు విలువ తెలిపే ఫ్లెక్సీ తో పట్టణములో భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి రామ్మోహన్, ఎంపీడీవో అమృత రాజ్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఉత్సాహంగా ఓటింగ్ లో పాల్గొనాలని సూచించారు. వంద శాతం ఓటు నమోదుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు పట్ల అవగాహన కలిగిన ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, నిరక్షరాస్యులకు ఓటు విలువ తెలిపి ఓటు వేసేలా వారిలో చైతన్యం నింపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న జయరాం సోదరులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు సమక్షంలో గుంతకల్లు పట్టణం 28వ వార్డులోని బెస్త శివశంకర్, సిపిఐ లక్ష్మీనారాయణ మరియు వైస్సార్సీపీ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్, వైస్సార్సీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పత్తిపాటి చంద్ర, ప్రకాష్ రెడ్డి, 28వ వార్డు బిఎస్ శ్రీధర్, బండారు శివ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జనాల్లో దూసుకెళ్తున్న సూపర్ సిక్స్ పథకాలు



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని చీకలుగురికి, ఉండబండ, హావలిగి, పాల్తూరు, గాజులు మల్లాపురం గ్రామాల్లో జోరుగా టిడిపి ప్రచారం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పయ్యావుల కేశవ ప్రచారంలో భాగంగా ఇంటింటి వెళ్లి టిడిపికి ఓటు వేయాలని మన అభ్యర్థి అయినటువంటి పయ్యావుల కేశవ్ నీ గెలిపించాలంటూ పార్టీ శ్రేణు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ మంగళ మేళాలతో స్వాగతం పలికి పూలు వెదజల్లుతూ స్వాగతం పలికారు. జన ఆదరణ చూసి అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజల్ని వేడుకున్నారు.

# మాతా శిశు మరణాలు తగ్గించడంలో ఆశాలు కీలకం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మాతా శిశు మరణాలు తగ్గించడంలో ఆశా కార్యకర్తలు కీలకమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ.బి. దేవి,డిస్టిక్ ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ తెలిపారు. గురువారం , ఆశ నోడల్ ఆఫీసర్స్ అందరికి రివ్యూ మీటింగ్ నిర్వహించడం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఐ.ఓ హాజరు అయి కిల్కరి మొబైల్ అకాడమీ కి సంబంధించి గోడపత్రాలను రిలీజ్ చేయడం జరిగింది. ఆశ నోడల్ ఆఫీసర్స్ ని ఉద్దేశించి, డి.ఐ.ఓ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు అయ్యేలా చూడాలన్నారు. నవజాత శిశువుల గృహ సందర్శన చేసి కిట్లను ఉపయోగించి పిల్లల ఆరోగ్య పరిరక్షణ చేయాలన్నారు ప్రతి ఆశా కార్యకర్త వారి పరిధిలో ఉన్న గర్భని బాలింతలు కౌమర బాలికలు ఎంతమంది ఉన్నారు వారి ఆరోగ్య పరిస్థితిలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ప్రతి గర్భిణీకి01244588000 నెంబర్ నుంచి వాయిస్ కాల్ వస్తుందని ఒకవేళ ఫోన్ ఎత్తడం మిస్ అయితే



14423 కి తప్పిన కాల్ ఇచ్చి మరలా డాక్టర్ అనిత గారు సందేశాన్ని వినవచ్చు, మారు మూల ప్రాంతంలోనే గర్భణీ లకు భా లింతలకు అవగాహన పెరుగుతుందని, బిడ్డకు ఏడాది వయసు వచ్చేవరకు సేవలు అందుతాయి అన్నారు. ఈ విషయంపై తమ పరిధిలో ఉన్న గర్భ నెలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. ఈ ఆశ యాప్ ఆశా కార్యకర్తలు, ప్రతిరోజు లాగిన్ అయ్యి, సర్వీసెస్ అన్ని ఈ ఆశ యాప్ లో ప్రతిరోజు అప్డేట్ చేయవలెను, అని తెలియజేశారు. కిల్కరి సర్వీసెస్ గురించి గర్భిణులకు బాలింతలకు విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఎం.ఎ రిజనల్ కార్యక్రమం ఆఫీసర్ కీర్తి డీసీఎం శ్రీరాములు, ఐ/సి, డి.పి.హెచ్. ఎన్.ఓ, హేమలత, మరియు ఆశ నోడల్ ఆఫీసర్ హాజరయ్యారు

## ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా విజయం మావైపే

⏩ మొదటి పేజీ తరువాయి

పన్నుతున్న కుట్రలు, కుతంత్రాలను చేదించి వారిని రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి ప్రతి ఒక్క రూ సిద్ధంగా ఉండా లన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేయకున్ననూ చెడు చేయకూడదన్న కనీస ఆలోచన లేని కూటమి సభ్యులు చేస్తున్న స్వార్థ రాజకీయాలకు బలయ్యేది నిరుపేదలే కావున వారు చెబుతున్న మోసకారి మాయ మాటలకు నమ్మి ఎవరు మోస పోవద్దని సూచించారు. పేదలు సంతోషంగా జీవించాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సీఎం జగన న్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ ప్రచార కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, పార్టీ యువ నాయకుడు ప్రణీత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాషా, వైస్ చైర్ పర్సన్ కొమ్ము గంగా దేవి శంకర్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వేముల ఫయాజ్ స్థానిక నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని గెలిపించండి

### - గుమ్మనూరు జయరాం తనయుడు ఈశ్వర్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం జనసేన, బీజేపీ బలపరిచిన గుంతకల్లు టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు, యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆత్మీయ కలయికలో భాగంగా గుంతకల్లు పట్టణం లో 7వ వార్డ్ లోని కిట్టు ఆహ్వానం మేరకు ఈశ్వర్ హాజరై రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాంను సైకిల్ గుర్తు కు ఓటు వేసి గెలిపించండి అని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో హిమ బిందు, సంజీవ్, ఇలియాస్ తదితరులు మండల పట్టణ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆదేశాల మేరకు, ఎంపిడివో కార్యాలయం ఎంసిసి నందు టెక్నికల్ అసిస్టెంట్స్ లతో ఎంపీడీవో సుబ్బరాజు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో 1) ప్రతి రోజూ మండలం లోని అన్ని జిపిల నుండి 5000 లేబర్ రిపోర్టింగ్ చేయాలని, 2) పని ప్రదేశం లలో త్రాగు నీటి మరియు షేడేలను ఏర్పాటు చేయాలని, 3) అవరేజ్ వేజ్ రేట్, 4) హారికల్చర్, 5) వేతన దారులకు ప్రతి జిపిలో పనులు కల్పించుట, 6) ప్రతి జిపికి కనీసం 3 ఫారం పాండ్స్ లను నిర్మించుట మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమ అధికారి సూర్య ప్రకాష్, ఏఈ జయ లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్స్ నాగేంద్రప్ప, విజయ్ కుమార్ పాల్గొనడం జరిగినది.

## ఓటు వినియోగంపై బ్యాంకులో అవగాహన



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఓటరు ఓటు వినియోగించు కోవడంపై మండల కేంద్రమైన కుందుర్పి కెనరా బ్యాంకులో బ్యాంక్ మేనేజర్ జ్యోతిరామ్ గురువారం ఖాతాదారులకు అవగాహన కల్పించారు. గురువారం సాయంకాలం ఖాతాదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులకు వచ్చే ఎన్నికల్లో ఓటు వినియోగించుకునే పద్ధతిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మనోజ్ కుమార్, బ్యాంక్ సిబ్బంది నరసింహులు, నాగరాజు, దేవరాజు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

### గుమ్మనూరు నారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన కొండ బ్రదర్స్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామిని పాతకొత్త చెరువు గ్రామనికి చెందిన కొండ బ్రదర్స్ మర్యాదపూర్వంగా గుమ్మనూరు నారాయణ స్వామి స్వగృహంలో కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు, రవి, రాము, ఓబులేష్, శివుడు, అంజనేయులు, సుంకన్న, దాసరి, చందు మరియు తదిదారులు పాల్గొన్నారు.

### నేడు బెలుగుప్ప మండలంలో

## పయ్యావుల కేశవ్ రోడ్ షో



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో వివిధ గ్రామాలలో శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఎన్నిక ప్రచారం నిర్వహిస్తున్నరని తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ, కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో భాగంగా ఉరవకొండ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేశవ్ శుక్రవారం రోడ్ షో కార్యక్రమం నిర్వహిస్తున్నారని మండల పరిధిలో రామసాగరం 10గంటలకు, జీడిపల్లి లో 11 గంటలకు, వీరాంజనేయ కొట్టాల లో12 గంటలకు, కోనంపల్లి 12:30 కు, దుద్దేకుంటలో 1:30 అంకంపల్లిలో మధ్యాహ్నం 3 గంటలకు, తగ్గుపర్తిలో 4 గంటలకు, బెలుగుప్పలో 5 గంటలకు, బెలుగుప్ప తండాలో8 గంటలకు రోడ్ షో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

### నేడు గౌరసంద్రం మారెమ్మ దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ గౌరసంద్రమారమ్మ దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు తెలిపారు. శుక్రవారం మారమ్మ దేవాలయంలో జరుగు కార్యక్రమం వివరాలు ఉదయం 6 గంటల నుండి గంగపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యహవచనం, కలశ స్థాపన, నవగ్రహ ఆరాధన, ధ్వజస్తంభం ప్రతిష్ఠ అనంతరం గణపతి, నవగ్రహ దుర్గ, కళన్యాస, అంగన్యాస, వాస్తు హోమాలు జరుపబడును అనంతరం మహాబలి పూర్ణహుతి మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని, రాత్రి 8 గంటలకు భజన మండలి వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడునన్నారు.

## కేతిరెడ్డి ఇసుక, కంకర, మట్టి అమ్ముకోవడంలో బిజీ

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎందుకంటే కంకర ఇసుక కొండలను తవ్వి మట్టి వ్యాపారం తో పాటు సోలార్ వంటి వివిధ వ్యాపారాల్లో బిజీగా ఉండడంతోపాటు దోచుకొని దాచుకున్న డబ్బులను లెక్క పెట్టుకోవడానికి ఆయనకు సమయం లేకుండా పోయిందన్నారు. గుడ్ మార్నింగ్ గుడ్ మార్నింగ్ చేసి సాయంత్రం గుడ్ ఈవెనింగ్ పేరుతో తమ వద్ద ఉన్న తొట్టి గ్యాంగ్ ను పంపించికాళీ స్థలాలు భూములను దోచేయడం లో కూడా ఆయన బిజీగా ఉంటారన్నారు. కొండను ఆక్రమించి 200 ఎకరాలుపైగా దోచుకోవడంతోపాటు అక్కడే బోటింగు గుర్రాల స్వారీ చేస్తూ ఎమ్మెల్యే జీవితాన్ని హాయిగా గడుపుతున్నారన్నారు. మిగిలిన సమయంలో చెన్నై శ్రీలంక వెళ్లి పేకాట ఆడటానికి మిగిలిన సమయం ఎంత సరిపోతుందన్నారు. ఇంత బిజీగా ఉండే వ్యక్తి సమస్యలు ఎలా పరిష్కరిస్తారని మీరు ఎలా ఆశపడ్డా రంటూ వ్యంగోక్తులు విసిరారు. ఇక్కడి ఎమ్మెల్యే తీరు వల్ల 40000 మగ్గాలు ఉన్న ధర్మవరంలో 13000 వేలకు పడిపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ఎటువంటి ఫంక్షన్ జరిగిన ధర్మవరం చీరనే కొనుగోలు చేయడానికి ఇష్టపడతా. అటువంటి చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయాల్సింది పోయి వారిపైనే దాడులు చేయడం ఇబ్బందులు కల్పించడం వంటి వారి గురి చేయడం బాధాకరమన్నారు. పొట్లమ్మ దేవత సాక్షిగా చెబుతున్నా ధర్మవరంలో అరాచకాలు దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేస్తా నని తాను పేదరికం నుంచి ఈ స్థాయికి వచ్చానని తాను అవినీతికి ఆమడ దూరంగా ఉంటానన్నారు. అదే నాకు చిన్నతనం నుంచి వచ్చిన మనస్తత్వం అదేనన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ తనకున్న పలుకుబడి తో నియోజకవర్గానికి కావలసిన పథకాలు కానీ నిధులు కానీ తీసుకొచ్చి అభివృద్ధి బాటలు పయనిస్తానే కానీ అసాంఘిక కార్యక్రమాలు కానీ దౌర్జన్యాలు కానీ ఇతరులను ఇబ్బంది పెట్టడం గాని తమ ఇంట వంట ఉండదన్నారు.

**కన్నీటి పర్యంతమైన గిర్రాజ నగేష్..** ఒక సామాజిక వర్గం చేతిలో నిండా మోసపోయాననే బాధ ఒకవైపు ఉండగా బీసీ వర్గానికి చెందిన సత్య కుమార్ యాదవ్ తో కలిసి బిజెపిలో పయనిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో బిజెపిలో చేరుకున్నందుకు ఆనందంగా ఉందని సత్య కుమార్ విజయం ఖాయమని అందులో చేనేతల అందరూ గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీలో తనకు జరిగిన అన్యాయం వేధింపులు పై త్వరలోనే అన్ని విషయాలు బుట్ట దాఖలు చేస్తానని ఆయన పేర్కొన్నారు. గిర్రాజు రవి మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో చేనేతలు పడితున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావన్నారు. రావలసినడబ్బులు అడిగితే మా పైనే కేసులు పెట్టించే సంస్కృతి వారికే చెల్లిందన్నారు. మేమెవరము చేయిచాచి ఎవరినీ డబ్బులు అడగమని మా సమస్యలను పరిష్కరిస్తే చాలు అన్నారు. వచ్చే చేనేత ఆత్మీయ సమావేశంలో అందరి చిట్టా బయట పెడతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, గడ్డం పార్థసారథి నాయకురాలు జయశ్రీ, కంచం లీలావతి, పల్లె వేణుగోపాల్, వసుంధర, గుండా పుల్లయ్య, జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి లక్షణాలపై అప్రమత్తంగా ఉండాలి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం గరుడ చెడు ప్రైమరీ హెల్త్ సెంటర్ హానకనహాల్ సబ్ సెంటర్ ను, జిల్లా పిఎమ్ఓ (పారమెడికల్ ఆఫీసర్) సందర్శించి సబ్ సెంటర్ సిబ్బందికి లెప్రసీ కేసులు గురించి అవగాహన, కుష్టు వ్యాధి లక్షణాలు, వ్యాధి లోపిస్తే వచ్చే ఆరోగ్య సమస్యలు, ప్రజలకు తెలియజేయవలసిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించడం జరిగినది. గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లను, సందర్శించి అంగన్వాడి టీచర్స్ కి,ఆశా వర్కర్లకు కుష్టి వ్యాధి గురించి వివరిస్తూ ప్రజలకు తెలియజేయలన్నారు. ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే తక్షణమే తెలియజేయవలసిందిగా ఆరోగ్య సిబ్బందికి అంగన్వాడి టీచర్స్‌కు సంఘాలకు, గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ ఓ, నాగన్న, సూపర్వైజర్ శ్రీనివాసులు, ఎం ఎల్ హెచ్ పి లక్ష్మీదేవి, ఏ ఎన్ ఎం శోభారాణి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు వేసి గ్రామంలో సమస్య పరిష్కరిస్తాం

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మం డలం హులికల్లు గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి



అమిలినేని సురేంద్ర బాబు కోడలు ఇషిత, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం గ్రామాల్లో సీసీ రోడ్లు కూడా వేయలేదని, మరి గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో అర్థం కావట్లేదు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాశ్రేయస్సే నా లక్ష్యం..

### -మెట్టు విశ్వనాథ రెడ్డి

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండల కేంద్రంలో కేపీ దొడ్డి వివిధ గ్రామాలు గ్రామలలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు విశ్వనాథరెడ్డి, మరియు గ్రామ సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు మెట్టు విశ్వనాథరెడ్డి నీరాజనం పట్టారు. స్థానిక నాయకులు బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి తనయుడు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు. మంచి చేసే నాయకుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలబడిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రినీ చేసుకునే ఆవశ్యకత ప్రజలం దరి పైన ఉందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం ఇలాగే కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మరోసారి అధికారంలోకి రావాలన్నారు. ప్రజా రంజిక పథకాలను ప్రవేశపెట్టి ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అయితే నేమి జలయజ్ఞం అయితే నేమి ఫీజు రియంబన్ పథకాల ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడ్డారు అన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా జగన్మోహన్ రెడ్డి కూడా 3వేలు రూపాయలు పెన్షన్, అమ్మ ఒడి, విద్యా దీవన, వసతి దీవెన, నాడు నేడు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి స్థిరస్థాయిగా ప్రజల



గుండెల్లో నిలిచిపోయాడన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో చెప్పుకోవడానికి ఒక ప్రచారంజిక పథకం కూడా లేదన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ బూటకమే తప్ప మరొకటి లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చాడంటే కచ్చితంగా నూటికి నూరు శాతం హామీలు నెరవేరుస్తారు అన్నారు గ్రామం పురవీధుల గుండా రోడ్ షో వైసిపి ప్రభుత్వ పాలనలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటికి అందుతున్నాయని తాము సంతోషంగా ఉన్నామని జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలు ప్రజలు మెట్టుకు తెలిపారు.నిర్వహించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నేత్ర కాంట్రాక్టర్ ఆర్ కొత్తపల్లి, క్లాస్ వన్ సత్తిరెడ్డి తాళక్కెర వీరభద్ర రెడ్డి, సర్పంచ్, ఎంపిటిసి స్వామి గౌని ఉపేంద్ర రెడ్డి, ఎంపీపీ భవాని, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, ఆర్ కొత్తపల్లి వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, తాళ్లకెర వీరభద్ర రెడ్డి, కోనాపురం ఈశ్వర్ రెడ్డి, గుమ్మగట్ట రాఘవేంద్ర రెడ్డి ఉమేష్ రెడ్డి చాకలి మల్లికార్జున, ఏం రాజు, ఎస్ ఎస్ ఎల్ రాష్ట్ర కార్యదర్శి బి టి పి గోవిందు, బేలోడు రామాంజిని, రాజు, మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు, వైయస్సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### స్థానికుడిని.. అందుబాటులో ఉంటా...

# ఆదరించండి

**ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు**

**జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం**

**సంక్షేమ పాలనను కొనసాగించుకుందాం.**

**ఓట్ల కోసం టీడీపీ అబద్ధపు నెరవేర్చని హామీలు**

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పించారని ఒకసారి అవకాశం ఇవ్వండని ఎం. వీరాంజనేయులు ప్రజలను కోరారు. నార్పల మండలం గడ్డంనాగేపల్లి, వెంకటాంపల్లి, మద్దలపల్లి, నాయనపల్లి, నడిమిదొడ్డి గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సైపుల్లా బేగ్ లతో కలసి వీరాంజనేయులు చేపట్టారు. అడుగడుగునా గ్రామాల్లో ఆత్మీయంగా హారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి అవ్వా తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్న ఐదేళ్ల పాలన చేసిన సంక్షేమాన్ని ఆయా కుటుంబాలకు



వివరించారు. స్థానికు డిగా ప్రజలందరికీ అం దుబాటులో ఉంటా.. మంచి చేస్తా.. నియోజక వర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లని అభ్యర్థిం చారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఓట్ల కోసం అపద్దపు హామీలతో వస్తున్నార న్నారు. 2014 లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే టిడిపి హయంలో ప్రజలు కార్యాలయం చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాసేవారన్నారు. 2019 లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చాక పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని జగనన్న నెరవేర్చారన్నారు. ఇంటింటికి సంక్షేమాన్ని అందించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న జగనన్న మరోసారి ముఖ్యమం త్రిగా కావాలని గ్రామాల్లో ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. నియోజకవర్గంలో టిడిపి వాళ్లు చేస్తున్న ప్రచారంలో ప్రజలు కరువయ్యార న్నారు. జగనన్నపై విమర్శలు తప్ప ప్రజలకు ఏం చేస్తామో టీడీపీ గట్టిగా చెప్పలేకపోతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడును ఓడించి ఇంటికే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 22 నుండి పంట రుణాల రెన్యువల్

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఈ నెల 22వ తేదీ నుండి జూన్



16వరకు కుందుర్పి కెనరా బ్యాంకులో పంటరుణాల రెన్యువల్ జరుగుతుందని బ్యాంక్ మేనేజర్ జ్యోతిరామ్ తెలిపారు. ప్రతిసంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రారంభమయ్యే పంటరుణాల రెన్యూవల్ ఈ నెల 22న ఆపిలేపల్లి గ్రామంతో ప్రారంభమై జూన్ 16న వెంకటంపల్లి గ్రామంతో రెన్యువల్ కార్యక్రమం ముగుస్తుందన్నారు. ఆపిలేపల్లి ఏప్రిల్ 22, 23, 24, 25, అప్పచి పాళ్ళేం 26, బొమ్మచ్చిపల్లి 29, బండమీదపల్లి ఏప్రిల్ 30 నుండి మే 4వరకు, బేస్తరపల్లి 3 నుండి 5, జంబుగుపల 7 నుండి 9, జానంపల్లి 10, కదరంపల్లి 13, 14, కలిగులిమి 15, 16, కేంచంపల్లి 17, 18, కొలిమి పాళ్ళేం 20, 21, క్రిష్ణపురం 22, కుందుర్పి 23 నుండి 30 వరకు, మహంతపురం మే 31నుండి జూన్ 2వరకు, మందలపల్లి 3, నిజవల్లి 6 నుండి 9వరకు, తుమకుంట 10 నుండి 13వరకు, తమ్మయ్యదొడ్డి 14, ఎన్ వెంకటంపల్లి 15, 16 వరకు జరుగుతుంది. రెన్యూవల్ దరఖాస్తుతో పాటు 1బి, ఆన్లైన్ టైటిల్ లీడ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్‌తో రేన్యూవల్ చేసుకోవాలన్నారు.

## ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తాం

**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రజల తమ ఓటుతో గుమ్మనూరు జయరాంను



అశ్వీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తామని గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం మునిసిపాలిటీ పరిధిలోని చేట్నేపల్లిలో బిజేపీ జనసేన బలపరిచిన టిడిపి అభ్యర్థి సోదరుడు గుమ్మనూరు నారాయణ ఎన్నికల ప్రచారం చేపట్టారు. అయనకు మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు మంగళహారతితో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు టిడిపిలోకి చేరారు. వారిని నారాయణ టిడిపి కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంను గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. తమ గ్రామంలో తాగునీటి సమస్య మురికి కాలువలు తదితరులు మౌలిక సదుపాయలు లేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు నారాయణ దృష్టికి తీసుకెళ్లాగా జరగబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాంను గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిపించంకుంటే, గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారిస్తామని గుమ్మనూరు జయరాం సోదరుడిగా నేను హామి ఇస్తున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో పలువురు చేరిక

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి సమక్షంలో గుంతకల్లు పట్టణం 1వ వార్డు మైనారిటీ కాలనీ వారు టీడీపీ కండువా కప్పుకుని బిలాల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెకానిక్ మస్తాన్, సలీం, ఆటో ఖాజా, ధన్లబ్ బాషా, దాదా ఖలందర్, షఫీ, మస్తాన్, శర్మాస్, జీలన్, హాజీ, నవీన్, సుకుమార్, అరుణ్, ఆదర్స్, ఫకుర్మా, మాబున్ణి, మాలిన్, అలియా, అఫ్రీన్, గుల్జార్ మరియు తదితర కార్యకర్తలు టీడీపీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరడం జరిగింది.



# కలిసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం

### గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం ఎబి ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసి గుంతకల్లు నియోజకవర్గం లో కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాంను ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేద్దామన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గనక ముఖ్యమంత్రి కాకపోతే రాష్ట్రం మరింత అప్పుల పాలు అవుతుంది అని, అన్ని రకాల నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతాయని మళ్ళీ ఆ పొరపాటు మనం చేసుకోకుండా కచ్చితంగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి మైనారిటీ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జగన్ మళ్లీ వస్తే రాష్ట్రం అధోగతి

▸▸ మొదటి పేజీ తరువాయి



పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించి.. అన్ని గ్రామాల్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. గతంలో ప్రకాష్ రెడ్డికి ఓటు వేయడం వలనే గ్రామాల్లో ఈ రోజు సాగు, తాగునీటి కష్టాలు చూస్తున్నారన్నారు. అదే 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. వేసవి కాలంలో కూడా పచ్చని పంటలు మీరు చూసేవారన్నారు. ఇలాంటి అన్ని అంశాలు గమనించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మరోవైపు పార్లమెంట్ అభ్యర్థి పార్థసారధి మాట్లాడుతూ ప్రకాష్ రెడ్డికి ఓటు వేయడం వలన ఎంత నష్టం జరిగిందో అంతా ఆలోచించుకోవాలన్నారు. మరోసారి అలాంటి తప్పుకు ఆస్కారం ఇవ్వొద్దన్నారు. హిందూపురం పార్లమెంట్ లో ఈసారి అత్య.ధిక మెజార్టీతో టీడీపీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దగ్గుపాటి గెలుపే లక్ష్యంగా పని చేస్తాం..

- బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు జోగి రాజేంద్ర..
- టీడీపీలోకి చేరిన జోగి రాజేంద్ర, చిత్రా నాగరాజు..
- అందరికీ సుమచిత స్థానం ఉంటుందన్న దగ్గుపాటి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర, కురుబ సంఘం యూత్ ప్రెసిడెంట్ చిత్రా నాగరాజు పేర్కొన్నారు. గురువారం నగరంలోని జోగి రాజేంద్ర స్వగృహానికి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా జోగి రాజేంద్ర.. అభ్యర్థికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జోగి రాజేంద్ర, కురుబ చిత్రా నాగరాజులతోపాటు పలువురికి పార్టీ కండువాలు వేసి దగ్గుపాటి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన జోగి రాజేంద్ర మాట్లాడుతూ.. సీఎం జగన్ కేవలం బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి ఎలాంటి అధికారాలు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. కచ్చితంగా ఈ ఎన్నికల్లో వారందరికీ బుద్ధి చెబుతామన్నారు. అర్బన్‌లో దగ్గుపాటి గెలుపుకి కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ముఖ్యంగా దగ్గుపాటి ఆధ్వర్యంలో అందరికీ మంచి జరుగుతుందన్న నమ్మకంతోనే పార్టీలో చేరినట్టు వివరించారు. అనంతరం దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి.. పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. అర్బన్‌లో ఈసారి భారీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పార్టీలోకి చేరిన వారిలో ప్రవీణ్ కుమార్, డీకే రామలింగం, మహేష్, భరత్, శ్యామ్ గౌడ్, సంతోష్, సత్తి, కేశవ నారాయణ, కొండప్ప నాయుడు తదితరులు చేరారు. కార్యక్రమంలో మాజీ సగర కార్పొరేషన్ డైరెక్టర్ సగర శ్రీకాంత్, ఉప్పర శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి వాల్మీకి రమణ, వినయ్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి ..!

▸▸ మొదటి పేజీ తరువాయి



గురించి తెలుసుకొని పరిష్కారం చేయకుండా కేవలం అమరా వతికే పరిమితమైయడని ఆరోపించారు. మళ్ళి ఇప్పు డు ఎన్నికలు రావడంతో సిద్ధం సభలు అంటూ ప్రజల వద్దకు వస్తూ తప్పుడు వాగ్దానాలు చేస్తూ మరోసారి అధికారం కోసం ఓటర్లకు డబ్బులు వెదజల్లి అధికారం దక్కించుకోవడం కోసం పాకులాడుతున్నాడని తూర్పార పెట్టారు. మరోప్రక్క టిడిపి కూటమీల పార్టీ సైతం అధికార దాహంతో ముమ్మ రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. మోసపూరిత ప్రకటనలతో అధికారం కోసం వచ్చే పార్టీలకు బుద్ధి చెప్పడా నికి ఓటర్లు డబ్బులు తీసుకుని నిత్యం ప్రజల మధ్య వుండి సమస్యలు పరిష్కరించే ప్రజా సమస్య లపై పోరాడే వారికి ఓట్లు వేయాలని తప్పుడు మాట లు చెప్పే వారికి ఓట్లు వేయరాదని పిలుపిచ్చారు. మీ ఓటు రాష్ట్ర భవిష్యత్తు మీ నియోజకవర్గ భవిష్యత్తు ను నిర్ణయిస్తుందని కావున ఓటరు ఆలోచించి ఓటు వేయాలని ఆమె తెలియ జేశారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఎవ రు ఎన్నికల్లో గెలవరని ఆమె జోష్యం చెప్పారు. గత పది సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లు ప్రధాని నరేంద్ర మోడీ కి తొత్తులుగా వ్యవహరించ డంతో ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పిస్తామని చెప్పిన దానిని కూడా తీసుకొ ని రావడంలో వారు విఫలం చెందారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వానికి వారిద్ద రూ గులాములుగా వ్యవహ రించారని ఆమె దుయ్యబ ట్టారు. విడిపోయిన ఆంధ్ర రాష్ట్రానికి ఇద్దరు ముఖ్యమం త్రులు రాజధాని లేకుండా చేశారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ విడిపోయిన ఆంధ్ర రాష్ట్రానికి మేలు చేయ డం కంటే అధికంగా నష్టం చేశాడని ఆమె విమర్శిం చారు. దివంగత ముఖ్యమం త్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా కాలువ పనుల ను 90% పనులు పూర్తిచేస్తే పది శాతం పనులు కూడా టిడిపి ,వైకాపా నేతలు పూర్తి చేయకుండా రైతులకు సాగు నీరు అందకుండా చేశారని ఆమె విమర్శించారు. జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం సాగునీ టి ప్రాజెక్టుల విషయంలో తీవ్రంగా నిర్లక్ష్యం వహించార ని పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకపోవడంతో వ్యవసా యాన్ని నిర్వీర్యం చేస్తున్నా రని ఆమె పేర్కొన్నారు. గత కాంగ్రెస్ గత కాంగ్రెస్ ప్రభు త్వంలో రాజశేఖర్ రెడ్డి వ్యవ సాయాన్ని పండుగగా మార్చి రైతన్నలకు ఆదుకున్నాడని చెప్పారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితేనే రైతన్న కు వెన్నుముకగా నిలుస్తుంది అన్న విషయాన్ని మీరు గుర్తు చేసుకోవాలన్నారు. వైయ స్సార్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అతని ఆశయా లకు తూట్లు పొడిచార న్నారు. కాంగ్రెస్ పార్టీ రాహు ల్ గాంధీ ని ప్రధాని అయిన వెంటనే పది సంవత్సరాల ప్రత్యేక హెూదా ఇవ్వడం జరుగుతుందని, తద్వారా పరిశ్రమలకు రాయితీ కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని ఆమె తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితేరైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుంది. ప్రతి పేద ఇంటికి 8300 , ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకి 400 రూపాయలు వృద్ధులకు పెన్షన్4 000 రూపాయలు వికలాంగులకు 6000 పెన్షన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ధన బలంతోనే అధికారం చేపట్టాలని ఆలోచ న ఉన్న నేతలకు బుద్ధి చెప్పా లని ఓటు అనే ఆయుధాన్ని మీరు సక్రమంగా ఉపయో గించుకొని మీ సంక్షేమం కోరే మీ మంచి కోరే మీకు అందు బాటులో ఉండే నేతకు మీరు ఓటు వేయాలన్న సంకల్ప దీక్షతో మీప్రాంతం వాసి అభ్యర్థి సుధాకర్ అండగా ఉంటాడు కాబట్టి సుధాకర్ కు ఓటు వేసి గెలిపించాలని కూడా ఆమె పిలుపిచ్చారు. అదేవిధంగా హిందూపురం ఎంపీ అభ్యర్థి షాహిని కూడా గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడు తూ తనను గెలిపిస్తే ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ప్రజా సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా షర్మిలారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ రాష్ట్రంలో కాంగ్రె స్ పార్టీ బలం పొంజుకొందని రాబోయే ఎన్నికల్లో తాను విజయంక మోగిస్తానని ధీమాగ పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పట్ల ఎంతో విశ్వసనీయతను విశ్వాసాన్ని చూపిస్తున్నారని అదేవిధంగా ఎన్నికల వరకు పోరాడి విజయం సాధించ డానికి తోడ్పాటు అందించాల ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ రామకృష్ణ యాదవ్, కేటీ శ్రీధర్, కోటాసత్యం, ఇంతియాజ్ ,వేణుగోపాల్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు ప్రభాకర్ రెడ్డి ,నరసింహమూర్తి ,డాక్టర్ రవి శంకర్ 'మండల కన్వీనర్ మంజునాథ్ ,తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





# రాష్ట్ర భవిష్యత్తుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి కీలకం

▸▸ మొదటి పేజీ తరువాయి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపీ శంకర్ నారాయణ లను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో అభివృద్ధికి ఎక్కడ ఢోకా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న తాడపత్రి నగరం ప్రశాంతంగా ఉండాలన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలియజేశారు. గత ఐదేళ్ల కాలంలో ప్రజలకు అందిన సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వారికి వివరించారు. అమ్మఒడి పథకంతో విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి వారు ఆదర్శంగా మారుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పాఠశాలలను తీర్చిదిద్ది రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని తెలుపుతూ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. మహిళలకు అందుతున్న సంక్షేమ పథకాలు వారి ఆర్థిక పురోభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తెలియజేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అందించని సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసి ప్రజల ఔన్నత్యానికి ఈ ప్రభుత్వం పాటుపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాషావలి, మహబూబ్ బాషా, చవ్వ రాజశేఖర్ రెడ్డి, జునైద్ మరియు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# విరుపాపల్లి గ్రామంలో వైసిపి ఎన్నికల ప్రచారం

### మంచి జరిగి ఉంటే మరోసారి వైసీపీకి ఓటెయ్యండి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మంచి జరిగి ఉంటే మరోసారి వైసీపీకి ఓటు వేయండి అంటూ విరుపా పల్లి గ్రామంలో ఇంటింటికి వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ముందుగా ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, కన్వీనర్ మచ్చన్న, సర్పంచ్ ఉమాపతి నాయకులు రాధాకృష్ణ, తిమ్మారెడ్డి, వైస్ సర్పంచ్ నాగేష్, కార్యకర్తలు బసవేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలు వివరాలు తెలిపి మరల ఇలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి కావాలంటే, మరల వైసీపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది. అనంతరం నాయకులు



మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలకు అర్హత ఉంటే సంక్షేమ పథకాలు అందాయని జగన్ ఇచ్చిన హామీలను 99% నెరవేర్చారని ఆంధ్రప్రదేశ్ అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవన్నారు. నవరత్నాల అమలు చేసి రాష్ట్రంలో పేదరికం నిర్మూలించామన్నారు. కావున త్వరలో జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డికి, మరియు ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే వెంకటేశులు, మాజీ సర్పంచ్ లింగప్ప, వంశీ, పెద్దమారెప్ప, పెన్నోబులేసు, చౌడప్ప, మల్లికార్జున, రాజేష్, ఎలగల వంక తిమ్మరాజు, రామసాగరం కేశవ్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కేశవరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హిందూపురం పార్లమెంట్ స్థానానికి నామినేషన్ దాఖలు

పుట్టపర్తి మేజర్ న్యూస్: హిందూపురం పార్లమెంటు స్థానాని కి సంబంధించి ఒక నామినేషన్ దాఖలు అయినట్టు జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు పేర్కొన్నారు. హిందూపురం పార్లమెంట్ స్థానా నికి వైకాపా అభ్యర్థి గా శాంతమ్మ తరపున బి. లక్ష్మీనారాయణ రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను గురువారం మధ్యాహ్నం జిల్లా ఎన్నికల అధికారికి అందజేశారు. అంతకుమునుపు హెల్ప్ డెస్క్ లో ముందుగా నామినేషన్ పత్రాలను జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య పరిశీలించారు. ఇలాంటి ఆర్భాటం లేకుండా వైకాపా తరపున లక్ష్మీనారాయణ రెడ్డి నామినేషన్ వేశారు.

## బీ ఫారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి..

పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేయుచున్న దాదిరెడ్డి మధు సూదన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల



నుంచి బీ ఫారం అందుకు న్నారు. గురువారం నార్పల లో పిసిసి అధ్యక్షురాలు షర్మిల నుంచి బీ ఫారం అందుకో వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ద్వారా పుట్టపర్తి నియోజ కవర్గం నుంచి పోటీ చేయ డానికి తనకు అవకాశం కల్పించిన షర్మిల తో పాటు రఘువీరా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజులలో నిబద్ధమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా అధిష్టానం అదేశాల మేరకు నడుచుకుంటానన్నారు.

**నేడు నామినేషన్ల దాఖలు:** పుట్టపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శు క్రవారం నామినేషన్ వేయనున్నట్టు దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

## డి హీరేహాళ్ మండలంలో టిడిపికి షాక్...

### - వైసీపీలో చేరిన 25కుటుంబాలు..
### - పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మెట్టు

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హెూసగుడ్డం గ్రామంలో టీడీపీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి 25కుటుంబాలు రాయదుర్గం నియోజకవర్గం వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సం దర్భంగా మెట్టు గోవిందరెడ్డి వారిని వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కన్వీనర్ ఎం వన్నూరు స్వామి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, రాళ్ల తిమ్మారెడ్డి, తొండే వెంకటేశులు, స్టోర్ డీలర్ శివారెడ్డి, వసగుడ్డం చంద్ర వీరి సమక్షంలో వైసిపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాం గ్రెస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తేవడానికి ప్రజలందరూ కలిసి రావడం, అభ్యర్థి అయిన నన్ను బలపరచడం, మరొక్కసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం లో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల, పేద ప్రజల అభ్యున్నతకు శక్తివంచనీయ లేకుండా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని వసగుడం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జాజురకళ్ళు శ్రీనివాస్ రెడ్డి, పులకుర్తి చంద్ర, హనుమంతు, నాగ, గొల్ల సురేష్, నల్లబండ్ల వన్నూరప్ప, వైసిపి నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.







## నగరానికి దీటుగా పంచాయతీలను అభివృద్ధి చేస్తాం

- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం - 3నెలల్లో డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- 6నెలల్లో రాజీవ్ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం - ఎన్నికల ప్రచారంలో దగ్గుపాటి ప్రసాద్ హామీలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**
టీడీపీ అధికారంలోకి రాగానే 3నెలల్లోనే డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని.. అనంతపురం అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి హామీ ఇచ్చారు. రాజీవ్ కాలనీ పంచాయతీలోని ప్రియాంక నగర్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ప్రచారంలో పాల్గొన్నారు. కాలనీ కి వచ్చిన దగ్గుపాటికి భారీ స్వాగతం పలికారు. స్థానికులతో కలసి ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కాలనీలో ఎక్కడికి వెళ్లినా ఎవర్ని కలిదించినా డంపింగ్ యార్డ్ సమస్య గురించి చెప్పారు. అలాగే తాగు నీటి సమస్యను దగ్గుపాటి దృష్టి తీసుకొచ్చారు. ఈ సమస్యలన్నీ విన్న దగ్గుపాటి.. ఇప్పటికే కాలనీపై తనకు పూర్తి అవగాహన ఉందని.. కచ్చితంగా వీటికి పరిష్కారం కూడా చూపిస్తామన్నారు. 2019 ఎన్నికలకు ముందు వెంకట్రామిరెడ్డి 3నెలల్లో డంపింగ్ యార్డు తరలిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఐదేళ్లు గడిచినా ఆయనకు మాత్రం ఆ మూడు నెలల టైం గుర్తు రాలేదని ఎద్దేవా చేశారు. ఇదే అంశంపై మేము స్పష్టంగా హామీ ఇస్తున్నా మని.. అధికారంలోకి వచ్చిన 3నెలల్లో డింపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. అలాగే తాగునీటి సమస్యకు కూడా ఆరు నెలల్లో పీఏబీఆర్ నీటిని తీసుకొచ్చి శాశ్వతంగా నీటి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మదమంచి స్వరూప, రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి రాష్ట్ర నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు కుంటిమిద్ది జయరామి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకుడు నారాయణస్వామీ యాదవ్, క్లష్టర్ ఇంచార్జ్ లు డిస్ నాగరాజు, సరిపూటి రమణ, వన్నూరు, గోపాల్ గౌడ్, కార్పొరేట జనబలం



బాబా, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, రాజా రావు, నటేష్ చౌదరి, చంద్రదండు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, వడ్డెర్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవెల్ల మురళి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, తెలుగమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి నగర అధ్యక్షు డు పూల భాష, రాజు కాలనీ యూనిటీ ఇన్చార్జిలు నబి రసూల్, రఘునాథ్, వెంకట లక్ష్మి, చలం, రాజీవ్ కాలనీ పంచాయతీ నాయకులు లింగమయ్య స్వామి, రాడ్ బెండర్ సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ జయమ్మ, పీఎండీ షఫీ, పూల సుధాకర్, ప్రభాకర్, మహబూబ్ బాషా, షామీర్ బాషా, రహంతుల్లా, నబీ రసూల్, కాట మయ్య, మాజీ ఎంపీటీసీ రహీం, అశోక్ జనసేన నాయకులు కుంతిమిద్ది జయరామి రెడ్డి, అడవాల మంజునాథ్, సాయి, ప్రవీణ్, షేక్ జిలాన్, షామీర్ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మంజునాథ్, సాయి, ప్రవీణ్, షేక్ జిలాన్, షామీర్నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జేసీ పవన్ ను కలిసిన అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జెసి పవన్ కుమార్ రెడ్డిని అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి గురువారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి తనకు మద్దతు అందించాలని కోరారు. రానున్న ఎన్నికలకు పూర్తి మద్దతును అందించాలని కోరారు. రానున్న ఎన్నికలలోటీడీపీ గెలుస్తుందని పవన్ ధీమా వ్యక్తం చేశారు.



## వైసీపీ ప్రభుత్వం చేసిన మేలు మరువకండి..

### - ఫ్యాను గుర్తుకే ఓటేయండి.. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును మరువకండి.. ఫ్యాను గురు బికే ఓటేయండని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పలు కాలనీలలో గురువారం సాయంత్రం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా నవరత్నాలు ద్వారా బడుగు, బలహీన వర్గాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిందన్నారు. అలాగే మరెన్నో పథకాలను ప్రవేశ పెట్టి వారి అభ్యున్నతికి తోడ్పాటు గా నిలిచిందన్నారు. పామిడి పట్టణంలో ఏ ప్రభు త్వంలోనూ చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి చేసి చూపించార న్నారు. అలాగే గత పాలకులు ప్రజలపై పన్నుల రూపంలో మోపిన ఆర్థికభారంను తగ్గించిన ఘతన ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డికే దక్కుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆయన సూచించారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం ఏర్పడితే మరింత అభివృద్ధి, అభ్యున్నతికి కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, కబడ్డీ



అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంజునాథరెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి చుక్కలూరు దిలీప్రెడ్డి, రూరల్ కన్వీనర్ నారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూధన్ రెడ్డి, సునీల్ రెడ్డి . వైసీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, అ నుంపల్లి సూరి, రజాక్, మహేష్రెడ్డి, నాగేష్ యాదవ్, చలపతి, షామీర్ పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని.. అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**-రాబోయేది మళ్ళీ వైస్సార్సీపీ ప్రభుత్వమే**
**-జగన్ ముఖ్యమంత్రి అయితేనే ప్రజలు బాగుంటారు**
**-ప్రతిపక్షాల మోసపు హామీలను నమ్మొద్దు**
**-ఎన్నికల ప్రచారంలో ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వరరెడ్డి**



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని, మళ్ళీ రాబోయేది వైస్సార్సీపీ ప్రభుత్వమేనని వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. విడపనకల్లు మండలం చీకులగురికి, కొట్టాలపల్లి గ్రామాల్లో గురువారం విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. యువత పూల వర్షం కురిపించారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకవైపు సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సుపరిపాలన అందిస్తుంటే మరోవైపు ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కై దోచుకోవడానికి చూస్తున్నాయని మండిపడ్డారు. వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాకే ప్రజల కష్టాలు తొలగాయని వివరించారు. 3.లక్షల 70 వేల కోట్ల రూపాయలు ప్రజల అకౌంట్లలో నేరుగా జమ చేసారని చెప్పారు. ఒక్క చీకులగురికి గ్రామానికే ఈ నాలుగేళ్ళలో 25 కోట్ల రూపాయలు లబ్ది కలిగిందని వెల్లడించారు. సీఎం జగన్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, అనేక గ్రామాలకు రోడ్లు నిర్మించామని చెప్పారు. మీకు మంచి జరిగివుంటేనే ఓటు వేయండని అడిగిన ఏకైక నాయకులు దేశంలోనే జగన్ ఒక్కరే అన్నారు. ప్రజలు కూడా అన్నింటినీ చూడాలని నాడు రైతు, డ్వాక్రా రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిన చంద్రబాబు కావాలో లేక మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను 99 శాతం అమలు చేసిన జగన్ కావాలో నిర్ణయించుకోవాలని కోరారు. తర్వాత ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను ఎంపీ అభ్యర్థి గా శంకర్ నారాయణను ఆశీర్వదించాలని విశ్వేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న గోనుగుంట్లను గెలిపించండి



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గెలిపించాలని ఆయన అనుచరులు విస్తృత ప్రచారం చేపట్టారు. గురువారం ఉదయం ధర్మవరం పట్టణంలోని 31 వార్డు సత్యసాయి నగర్ లో మేమందరమూ పర్యటిస్తూ పెద్దలను, మహిళలను కలుస్తూ రాబోయే ధర్మవరం అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ శాసనసభ్యులు శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ ఇండిపెండెంట్ అభ్యర్దిగా పోటి చేయుచున్నారు, కావున మీరందరూ అన్నను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.సూరి అన్న పోటీ చేస్తే మేమందరము సహకరిస్తాము ఓటర్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, ప్రధాన కార్యదర్శులు. దుస్సాకిష్ట, రాప్తాటి రాము,అంబారపు శ్రీనివాసూలు,,వార్డు ఇన్ చార్జీలు ఇమాంసాబ్,రామాంజి, జగదీష్, రహీం,రంగా,జయశంకర్,కేశవ నాయుడు, లచ్చి, గిరిధర్, ,ప్రకాష్,హరి,నబీరసూల్, షెక్షావలి. బెస్తశివ,వీరన్న, రాజారెడ్డి,కొండా శీనా,గణేష్, రామచంద్ర, శ్రీనివాసులు, నిరంజన్.రాజు, అనిల్ గంధమనేని నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అధికారపార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి..



**-మెట్లు కూల్చివేశారు**
**-బాదితులు కేశవరెడ్డి, చెన్నారెడ్డి**

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఎన్నికలకోడ్ వచ్చిన అధికారపార్టీలో కొందరు నాయకుల ఒత్తిడికి తలొగ్గిన మున్సిపల్ అధికారులు తాము నిర్మాణం చేపడుతున్న మెటికలను ధ్వంసం చేశారని పట్టణంలోని చంద్ర బాబునగర్కు చెందిన కోళ్లమొరం కేశవరెడ్డి, కోళ్లమొరం చెన్నారెడ్డిలు ఆవేదన వ్యక్తంచేశారు. మున్సిపాలి టీలోని కొందరు అధికారులు స్థానిక ప్రజాప్రతినిదికి ఊడిగం చేస్తున్నారన్నడానికి ఇంతకంటే నిదర్శనం ఏముందంటూబాదితులు ఒక ప్రకటనలో అధికారపార్టీ తీరుపై తమ ఆ కోశాన్ని వెలకక్కారు. తాము నిర్మాణం చేపడుతున్న ఇంటి ప్రక్కనే రోడ్డంతా ఆక్రమించిన వాటిని పట్టించుకోక పోగా అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నామని కక్షతో ఎన్నికలలో కూడా కూల్చివేతలకు దిగుతున్నారంటే ధర్మవరంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందంటూ వారు ఆగ్రహంవ్యక్తం చేశారు. నిబంధనల అతిక్రమి ంచి నిర్మాణాలు చేపడితే మూడు సార్లు నోటీసులు ఇచ్చి వాటిని తొలగించాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం తమకు అలా నోటీసులుఇచ్చారో లేదో వెం టనే తమకే తెలియకుండా మెటికల్లను పూర్తిగా తొలగించారని వారు విలపిం చారు. ఇచ్చిన నోటీసుకు సమాదానం ఇచ్చేలోపే అధికారి పార్టీకి ఊడిగం చేసే కొందరు అధికారులు కూల్చివేతలకు దిగారని వారు శాపనార్థాలు పెట్టారు.

# శ్రీ ఆంజనేయస్వామి జల్ది

**- హాజరైన మెట్టు గోవిందరెడ్డి, తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి**

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్, మండలం పరిధిలోని గొడిసిలపల్లి గ్రామంలో శ్రీ రామ నవమి సందర్భంగా గ్రామస్తులు ఆంజనేయస్వామి వారి జల్ది నిర్వహించారు.
ఆంజనేయ స్వామి జల్ది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం నియోజకవర్గం వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకొన్నారు. అన్నదాన ప్రసాదాలు సమాకూర్చిన బండి రామక్రిష్ణ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమమును మెట్టు విశ్వనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్ బండి రామక్రిష్ణ రెడ్డి, వైస్సార్సీపీ శ్రేణులు బండి బీమారెడ్డి, పక్కిర్ రెడ్డి, ఆర్. రామాంజినేయులు, మర్తల తిప్పేస్వామి, ఆర్ రమేష్, ముక్కల సుధాకర, కే నవీన్, రూపేష్, కే రాము, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలిపారు. గురువారం సోమందేపల్లిలోని స్నేహలత నగర్, ద్వారకమయి నగర్ తదితర ప్రాంతాల్లో సూపర్ సిక్స్ పథకాలపై ఆమె ప్రచారం నిర్వహించారు. అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తానని తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్ర, సిద్ధలింగప్ప, కిష్ట, సూరి తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడు నియామకం



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలోని మండల అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి ఆదేశాలు మేరకు సీనియర్ నాయకుడు బంగారు చంద్రన్న ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. అనంతరం బంగారు చంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన అంకిత భావంతో నిర్వహిస్తానని, కార్యకర్తలు, కమిటీలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బంగారు చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, విట్ట పల్లి నాగరాజు, సంపత్, వెంకట్ రెడ్డి, సంగారెడ్డి, సంజీవ్ మూర్తి, సూరి, దీపు, నేతల పల్లి నాగేంద్ర, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని గుడి పల్లి గ్రామంలో సజ్జ గంట రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. శుక్రవారం అంకురార్పణ, ధ్వజ రోహణము, బ్రాహ్మణ సంతర్పణ, 23న రథోత్సవం, 24న ఆదీ ఆంధ్రుడీ భక్తుని దీపోత్సవం, 25న వసంతోత్సవంతో పాటు ఈ నెల 28న పూల పల్లకి ఉత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్త రమాకాంత్ రెడ్డి తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఎన్డీఏ అభ్యర్థికి జనం నీరాజనాలు

**-ప్రచారంలో అభ్యర్థితో కలిసి చిలకం మధు విస్తృత ప్రచారం**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మ వరం ఎన్ డి ఏ ఉమ్మడి అసెంబ్లీ బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ప్రచారానికి జనం నీరాజనాలు పలికారు. మొదటిసారిగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి అభ్యర్థి సత్య కుమార్ తో కలిసి గురువారం పట్టణంలోని 27 28 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులలో ప్రజలు ఘన స్వాగతం పలికి పూలబాటపై నడిపించారు. సత్య కుమార్ యాదవ్ చిలక మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఇంటికి పంపడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. వార్డులలో ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు బ్రహ్మ రథం పట్టడమే కాకుండా నిండు మనసుతో ఆశీర్వదించి . ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి నాయకులు కమతం కాటమయ్య, అంబటి సతీష్, లీలావతి, డోలా రాజారెడ్డి, బోట్టు కిష్ట, కత్తుల బాబ్జి, సాకే ఓబులేసు, జింక చంద్ర, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమం దేపల్లి మేజర్ పంచాయతీలోని ఇందిరా నగర్ నందు ఆరవ రోజు ప్రజల దగ్గరకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మన పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని వైసీపీ నేత రమాకాంత్ రెడ్డి, సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహామూర్తి, సోమందేపల్లి మండల వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం

కదిరి, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండలం గాజేఖాన్ పల్లి చెందిన జయప్ప మృతి చెందారు. గురువారం రోజు నీ కుటుంబ గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు నల్లచెరువు మాది సర్పంచ్ రవికుమార్ రెడ్డి 15 వేలు ఆర్థిక సాయంను అందజేశారు. ఈ కార్యక్ర మంలో పలువురు నాయకులు పాల్గొ న్నారు.

## కమలంతోనే బడుగుల వికాసం : దేవానంద్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత పాలకుల సంకుచిత స్వార్థ, అహంకార పూరిత రాజకీయాల కారణం గా దేశంలోని బడుగు బలహీనవర్గాల ప్రజలు అన్ని రంగాలలో వెనుక పడ్డారని, ఎన్నికల సమయంలో మాత్రమే బడుగులు వారికి గుర్తుకు వస్తారని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్ గురువారం స్థానిక ఎస్సీ కాలనీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పేర్కొ న్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ పేరిట అన్ని వర్గాలలోని పేదల స్వయం సమృద్ధి కి బిజెపి కట్టుబడి ఉందన్నారు, అన్ని వర్గాల స్వయం సమృద్ధితోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమని భావించే ఏకైక పార్టీ బిజెపి అన్నారు. దశాబ్దాలుగా అన్ని రంగాలలో వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం బిజెపి పలు పథకాలు అమలు చేస్తోంద న్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా సాంప్రదాయ చేతివృత్తుల వారి వికాసానికి ఆర్థిక రుణ సాయం అందించడం జరిగిందన్నారు. బడుగుల సంక్షేమం అభివృద్ధి కోసం పలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నా రన్నారు. విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోగలరని ఆశ యంతో బడుగుల పేద విద్యార్థుల చదువుల కోసం 59 వేల కోట్ల రూపాయలు కేటా యించి యూనివర్సి టీలు కళాశాలలు పాఠశాలలు వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ప్రస్తుతం జరగనున్న పార్లమెంటు శాసనసభ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయానికి బడుగులు తోడుగా నిలవాలన్నారు, హిందూ పురం పార్ల మెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఇండియా కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీకే పార్థసారధికి, ధర్మారం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ కు అత్యధిక మెజార్టీ అందించి వారిని చట్టసభలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మండల ఇన్చార్జి సోమల్ ప్రకాష్ నాయు డు, ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై ఊరేగిన జగదభిరాముడు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని ఒకటో రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని గురువారం సింహ వాహనంపై మహావిష్ణు అలంకారం దశరథ నందనుడు భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం ఆలయంలో స్వామివారికి అభిషేకాలు విశేష పూజలను నిర్వహించారు. సాయం త్రం మహావిష్ణువు గా అలంకరిం చుకొని సింహ వాహనంపై అధిరోహిస్తూ తన చల్లని చూపులతో రామయ్య భక్తులను కటాక్షించారు. ఆలయం లో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ ఈవో అర్చకులతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధి కోసం జగనన్నకు మద్దతు ఇవ్వండి

**– కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ తనయుడు బి.ఎస్ అఖిల్**



**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుపేదల పిల్లలు భవిష్యత్తు తోపాటు రాష్ట్రాభివృ ద్ధికి కృషి చేస్తున్న సీఎం జగనన్నకు ప్రతి ఒక్క రూ మద్దతు తెలుపు తూ.. వచ్చే ఎన్నికల్లో అండగా ఉండాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కు మద్ద తుగా ఆయన తనయుడు బి.ఎస్ అఖిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురు వారం పట్టణం లోని 32 వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షే మ అందుకున్న ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రెండవ సారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో 600 హామీలు ఇచ్చి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబు వారి కూటమికి అవకాశం ఇస్తే మరోసారి మోసపో తారని పట్టణ ప్రజలకు తెలిపారు. రాష్ట్ర అభి వృద్ధికి కట్టుబడి ఇచ్చి న హామీలను 99 శాతం నెరవేర్చిన జగనన్న గెలిపించడా నికి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి రెండోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రాఘవేంద్ర, మహ బూబ్ బేగ్, ఇబ్రహీం, ఇర్షాద్, అహమ్మద్, షకీల్, అంజాద్, అల్తాఫ్, రమేష్, అమ నుల్లా, బాబాజాన్, నిసార్, బాబా, శివ శంకర్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాఫియా పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పిద్దాం : మాజీ మంత్రి పల్లె



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మాఫియా పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పిద్దామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు, టిడిపి అభ్యర్థి పల్లె సింధూర, పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి నామినేషన్లు వేసిన అనంతరం యనమల పల్లి వద్ద జరిగిన సభలో రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో వైకాపా నాయకులు అడ్డుదిడ్డంగా దోపిడీ సాగించారని, దోపిడీ చేసిన డబ్బుతో ఎన్నికలలో ఓట్లు కొనుగోలు చేయడానికి వస్తారని, వారి ప్రలోభాలకు ఓటర్లు లొంగరాదన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రజలకు అందాల్సిన తాగునీటిని సైతం తన తోటలకు మళ్ళించుకున్న ఘనుడు అని, నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. అనంతరం పల్లె సింధూర మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకుందామని, చంద్రబాబు ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. అనంతరం హిందూపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు జగన్ రెడ్డి తోపాటు మంత్రుల వేధింపులను తట్టుకోలేక ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పుట్టపర్తి పసుపు మయంగా మారింది. కార్యక్రమంలో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప తో పాటు జనసేన పార్టీ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు వడ్డీ అంజనప్ప, రేస్కో మాజీ చైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌కు తరలిన
# తెలుగు తమ్ముళ్లు..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఎంఎల్ఏ అభ్యర్థిని పల్లె సింధూ ర రెడ్డి గురువారం పుట్టపర్తిలో నామి నేషన్ వేశారు. ఈ నామినేషన్ కార్యక్ర మానికి మండలం నుండి భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు తరలివెళ్లారు. తెలుగుదేశంలో చేరిక మండలంలోని కొండకమర్ల గ్రామానికి చెందిన వైసిపి నాయ కులు ఎద్దుల ప్రమోద్ రెడ్డి, గురువారం, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈయనకు పార్టీ నాయకులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం కుటుంబ సభ్యులు సాధారణ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఉన్నారు



## కదిరిలో కందికుంట యశోదాదేవి
## ఇంటింటా ప్రచారం..

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోద దేవి గురువారం కదిరి పట్ట ణంలోని 19 వార్డు నం దు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపను తడతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇప్పటికే కందికుంట యశోద దేవి పట్టణంలోని పలు వార్డులలో ప్రచారం నిర్వహించగా మరో మారు ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సందర్భంగానే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను వివరిస్తూ.. కదిరి పట్టణ అభివృద్ధికి కందికుంట వెంకట ప్రసాద్ ఎమ్మెల్యే అయితే చేపట్టే పనులను వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. కందికుంట యశోద దేవి ప్రచార కార్యక్రమం కొనసాగిస్తుండగా 19 వార్డువాసులు ఆప్యాయతగా ఆదరించడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు హనుమంతు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ముత్తుకుంట్ల గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం..

- భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు నాయకులు...
- మనం పడ్డ బాధల్ని ఓటు రూపంలో చూపించాలి...
- మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు...

రామగిరి మేజర్ న్యూస్: కనగానిపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచే తెలుగుదేశం పార్టీ విజయానికి నాంది పడాలని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. తమ సెంటిమెంట్ ప్రకారం ముత్తవకుంట్ల గ్రామం నుంచి ఎన్నికల ప్రచారాన్ని వారు ప్రారంభించారు. ముందుగా కుటుంబ సభ్యులతో కలసి వెంకటాపురంలోని యల్లమ్మ ఆలయంలోను, పరిటాల ఘాట్ వద్ద పూజలు నిర్వహించిన తర్వాత నసనకోట సమీపంలోని శ్రీ తిరుమల దేవర దేవస్థానం దగ్గర కుటుంబసభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముత్తవకుంట్లకు చేరుకుని శ్రీరామాలయంలో కూడా గ్రామస్థులతో కలసి పూజలు చేసి.. ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలిరోజు ప్రచారంలో పరిటాల సునీత మనవడు, శ్రీరామ్ కుమారుడు జూనియర్ పరిటాల రవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముత్తవకుంట్ల అన్నది మాకు మూడు దశాబ్దాలుగా ఉన్న సెంటిమెంట్ అన్నారు. ఇక్కడి నుంచి కార్యక్రమం





ప్రారంభిస్తే విజయం కచ్చితంగా వస్తుందని అభిప్రాయ పడ్డారు. అందుకే తాము ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి నుంచి ప్రారంభించినట్టు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలు ఒక ఎత్తు.. ఈ గ్రామం మాత్రమే ఇంకో ఎత్తు అన్నారు. ఇక్కడ ఎంత మెజార్టీ వస్తుందన్నది ఆసక్తిగా చూస్తుంటారన్నారు. ఇన్ని రోజులు ఈ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులపై ఉన్న కసిని ఓటు రూపంలో చూపించాలన్నారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవి హయాం నుంచి మాకు సెంటిమెంట్ గా ముత్తవకుంట్ల నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామని.. టిడిపికి మెజార్టీ ఎంత ఇస్తారన్నది మీరే నిర్ణయించుకోవాలన్నారు. ఈ సారి వారికి వేళ్ల మీద లెక్కించుకునే ఓట్లు మాత్రమే పడాలన్నారు. మీరంతా మాకు అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలని.. ఇక నుంచి జరగబోయే పూర్తి స్థాయి ప్రచారంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం..

- ఎన్నికల ప్రచారంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్

తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గేమే నాయక్ తాండ పంచా యతీలో స్థానిక నాయకులు నీలకం ఠారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ఐదేళ్ల జగనన్నపా లనలో చేసిన సంక్షేమాన్ని వివరిస్తూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ ప్రచారాన్ని కొనసా గించారు. వైయస్సార్సీ పి పాలనలో నవర త్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించ మని గర్వంగా చెప్పే ప్రభుత్వం వైసీపీ అని అదే టిడిపి ప్రజలకు ఏమి చేసిందో చెప్పుకోవడానికి ఏమీ లేక వైయస్సార్సీపి ప్రభుత్వంపై, పార్టీ నాయకులు పై విమ ర్శలు చేస్తూ కాలయాపన చేస్తు న్నారని విమర్శిం చారు. రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓట్లును ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు, ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహమ్మద్ కు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మండ లంలోని పలువురు నాయకులు కలిసి పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ సమన్వ యకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, మాజీ టెంపుల్



చైర్మన్ గోపాలకృష్ణ, కదిరి జెడ్పిటిసి భుక్యా రాధాకృష్ణ నాయక్, మండల కన్వీనర్ మధుసూదనరెడ్డి, సీనియర్ నాయకుడు కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, ఎంపీటీసీ గోపాల్ నాయక్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జవహరుద్దీన్, అగ్రి బోర్డు చైర్మన్ కొండ మల్లికార్జున, యువ పారిశ్రామికవేత్త ఎం.జి రెడ్డి, అశోక్ వర్ధన్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి సంజీవరెడ్డి, బైకు భాస్కర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కొండకమర్ల ముస్తఫా, తబ్రోజ్ ,దొరస్వామి, జనార్దన్ రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి , మోహనరెడ్డి, హేమశేఖర్ రెడ్డి, రియాజ్, పూల శీన, లక్ష్మీపతి గోరంట్ల కుళ్లాయప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి
# పల్లె సింధూర నామినేషన్

- భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు



పుట్టపర్తి మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియలో మొదటి రోజు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర నామినేషన్ దాఖలు చేశారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయంలో తెలుగుదేశం అభ్యర్థి పల్లె సింధూర ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాగ్య రేఖకు నామినేషన్ పత్రాలు అందజేశారు. పల్లె సింధూరతోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె వెంకట కృష్ణ కిషోర్ నామినేషన్ లు వేశారు. మొదటిరోజు తెలుగుదేశం పార్టీ నుంచి ముగ్గురు నామినేషన్లు వేయడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నామినేషన్లు దాఖలు సందర్భంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నామినేషన్ ప్రక్రియకు విచ్చేశారు. గురువారం ఉదయం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆర్డీవో కార్యాలయానికి విచ్చేసిన నామినేషన్ వేశారు. సత్తెమ్మ దేవాలయం నుంచి ఆర్డీవో కార్యాల యం సమీపం వరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ర్యాలీగా వచ్చాయి.

# వైయస్సార్సీపి నుంచి టిడిపిలో చేరిక..

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని పాత కల్లూరు గ్రామంలో తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ మరియు ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు వారికి బండారు శ్రావణి టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల విశాలాక్షి, మండల కన్వీనర్ బోలె పాండు, చల్లా నాగరాజ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దగ్గుపాటి వెంకట ప్రసాద్‌ను గెలిపించుకుందాం..

- దగ్గుబాటి సతీమణి శ్రీలక్ష్మి.. జనసేన మహిళా నేత పెండ్యాల శ్రీలత..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ ని గెలిపించుకుందామని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, అభ్యర్థి సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి కోరారు. గురువారం 41, 47వ డివిజన్లో కూటమి ఉమ్మడి ప్రచారం కొనసాగింది. అనంత అభివృద్ధిని జాలికి వదిలేసిన అవినీతి అనంత వెంకట్రామిరెడ్డి ఓడించి నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన దగ్గుపాటి వెంకట ప్రసాద్ ను గెలిపించుకుని రాష్ట్రంలో కూటమి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అన్నారు. కార్యక్రమంలో దలవాయి రమాదేవి, దలవాయి వెంకటేష్, దూదేకుల సుబహాని, ఈశ్వరమ్మ, వీర మహిళలు శైలజ గురు లక్ష్మీ గాయత్రి సానియా తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే తనయుడు కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం

అమడగూరు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీ పరిధి లోని గొల్లపల్లి, వడ్డిపల్లి, మహమ్మదాబాద్, కొక్కంటివారిపల్లి గ్రామాలలో నేడు( శుక్రవారం) పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివశం కర్ రెడ్డి,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు.

# వైపీ రమేష్‌పై దాడి హేయమైన చర్య

## - ఎంపీ అభ్యర్థి అంబికా

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద వైసీపీ దాడిని ఖండిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, టీడీపీ నాయకులతో కలసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రనేల వీధిలో అనుమతులు తీసుకుని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో వైసీపీ నాయకులు అడ్డుపడి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్ పై మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎంతో మందిపై దాడులు చేయడం జరిగింది. ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గరపడటం అది కూడా నోటిఫికెషన్ వచ్చిన రోజే కళ్యాణదుర్గంలో వైసీపీ నాయకులు దాడులు చేయడం చాలా దారుణం. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురంలో చికిత్స పొందుతున్నారని, ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించగా చాతిలో కొంచెం ఇబ్బందిగా ఉందని వైద్యులు తెలిపారన్నారు. పోలీసులు సమీపంలో ఉన్నా కనీసం గొడవను ఆపకపోవడం సిగ్గు చేటని, అందులో ఒక బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకుడిపై దాడి చేయడం వెనుక కుట్ర ఉందని ఇలాంటివి పునరావృతం కాకుండా ఎన్నికల కమీషన్ దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మెట్టు గోవిందరెడ్డిని ఆశీర్వదించండి

## - మెట్టు యశోదమ్మ

### నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా అందరికీ మంచి చేస్తాం - మెట్టు యశోదమ్మ

### మెట్టు యశోదమ్మ కి బ్రహ్మరథం పట్టిన స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామం ఎస్సీ కాలనీ నందు రాయదుర్గం వై.యస్.ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ స్థానిక వైసిపి కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలను గడపగడపకు వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ మెట్టు గోవింద్ రెడ్డి ని మరియు శంకర్ నారాయణని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరడం జరిగింది. ఈ సందర్భంగా మెట్టు యశోదమ్మ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేసే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. మెట్టు యశోదమ్మ ఇంటింటికి ఓటు అడగడానికి వెళ్ళినప్పుడు, స్థానిక ప్రజలు మాకు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆసరా వైయస్సార్ చేయూత అమ్మఒడి వసతి దీవెన విద్య దీవెన లాంటి పథకాలతో మేము ఎంతో ఆర్థికంగా అభివృద్ధి చెందామని, మళ్లీ వైఎస్ఆర్సిపి పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఇంకొకసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకుంటామని మరియు మెట్టు గోవిందరెడ్డికి ఓటు వేస్తామని మెట్టు యశోదమ్మ కి స్థానిక ప్రజలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, స్థానిక సర్పంచ్ జడ్పిటిసి వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు గృహ రథసారతులు, తదితరులు పాల్గొన్నారు.

# గొంతెండుతోంది..

## మా దాహార్తిని తీర్చండి మహా ప్రభు..!

### ఖాళీ బిందెలతో సచివాలయాన్ని చుట్టుముట్టిన మహిళలు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** అసలే వేసవి కాలం. గొంతెండుతోంది. గుక్కెడు నీరందించండి మహాప్రభో అంటూ జీ కొట్టాల ప్రజలు వేడుకుంటున్నారు గ్రామంలో ఐదు రోజులుగా తాగునీరు సర ఫరా కాలేదు. దీంతో సచివాలయంలోని సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లారు. అయినా స్పందన అంతంతమాత్రంగానే ఉండడంతో చేసేదేమీ లేక ఖాళీ బిందెలతో గ్రామ సచివాలయాన్ని గురువారం ముట్టడించారు. దీంతో అధికారులు చేతిపంపునకు, విద్యుత్ మోటారుకు ఆఘమేఘాల మీద మరమ్మతులు చేపట్టారు.

# మోగిన ఎన్నికల నగారా





### అనంతపురం పార్లమెంటు ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు

### తొలి రోజు నామినేషన్ల దాఖలు

### ప్రధానోపార్టీల అభ్యర్థుల పేరుతో నామినేషన్లు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా మొత్తం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్నికల నగారా గురువారం ఉదయం అనంతపురం పార్లమెంటు, అనంతపురం అర్బన్, సింగనమల, రాప్తాడు, గుంతకల్లు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి, ఉరవకొండ అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గురువారం ఉదయం నోటిఫికేషన్ విడుదల చేశారు. వీటికి సంబంధించి వివరాలను కూడా వారు వెల్లడించారు. ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అనంతపురం పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ఈనెల 25 వరకు జరుగుతుందన్నారు. 26వ తేదీన దాఖలైన నామినేషన్లకు సంబంధించి పరిశీలన ప్రక్రియ ఉంటుందన్నారు. 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని అదే రోజు తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. మే 13వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని, జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని వారు తమ నోటిఫికేషన్లో వెల్లడించారు. దీంతో తొలిరోజు నామినేషన్ల దాఖలకు అభ్యర్థులు పెద్దగా ఆసక్తి చూపలేదు. సోమవారం నామినేషన్ల ప్రక్రియ ఊపొందుకుంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. నామినేషన్ల దాఖలకు మంచి ముహూర్తాన్ని చూసుకొని వాటి ఆధారంగా అభ్యర్థులు తమ అదృష్టాలను పరీక్షించుకోనున్నారు. దీంతో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తో పాటు అనంతపురం పార్లమెంటు నామినేషన్ల దాఖలుకు పెద్ద ఎత్తున అభ్యర్థులు చొరవ చూపారు. అనంతపురం పార్లమెంటుకు సంబంధించి జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతపురం అర్బన్ కు సంబంధించి ఆర్డిఓ కార్యాలయంలో, ఆయా నియోజకవర్గాలలోని తహసిల్దార్ కార్యాలయాలలో నామినేషన్ల ను స్వీకరించారు.

### తొలి రోజు అనంతపురం పార్లమెంట్ కు ఇద్దరు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 10 మంది నామినేషన్ల దాఖలు

అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న పార్లమెంట్ స్థానానికి ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. అనంతపురం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి డాక్టర్ వి వినోద్ కుమార్ కు వారు తమ నామినేషన్ల దరఖాస్తులను అందజేశారు. వారిలో ఎస్ యు సి ఐ అభ్యర్థిగా నాగ ముత్యాలు నామినేషన్ వేయగా, స్వతంత్ర అభ్యర్థిగా రంగరాజుల గోపీనాథ్ నామినేషన్ దాఖలు చేశారు.

### 8 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి మొత్తం 10 నామినేషన్లు దాఖలయ్యాయి.

అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు తొలి రోజు పది నామినేషన్లు దాఖలు అయ్యాయి. వాటిలో అత్యధికంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి నాలుగు నామినేషన్లు రాగా, మిగతా ఆరు నియోజకవర్గాల లో ఒక్కో నామినేషన్ దాఖలు అయింది. గుంతకల్లు నియోజకవర్గంలో ఏ అభ్యర్థి తమ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో గుంతకల్లు నియోజకవర్గానికి సంబంధించి నిల్ అని అధికారులు వెల్లడించారు. అనంతపురం అర్బన్ పరిధిలో నాలుగు దరఖాస్తులు రాగా వాటిలో ప్రస్తుత ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పేరు మీద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇద్దరు నామినేషన్లను దాఖలు చేశారు, ఎస్ యు సి ఐ అభ్యర్థిగా రాఘవేంద్ర, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేరుతో డి శ్రీనివాసులు నామినేషన్ దాఖలు చేశారు. ఉరవకొండ అసెంబ్లీ స్థానానికి స్థానిక ఎమ్మెల్యే సతీమణి పయ్యావుల ఉమాదేవి ఆయన తరఫున నామినేషన్ దాఖలు చేశారు. తాడిపత్రిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్ వేశారు. సింగనమల నియోజకవర్గానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బండారు శ్రావణి శ్రీ, రాప్తాడులో స్వతంత్ర అభ్యర్థిగా సాకే రాజేష్, కళ్యాణదుర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా రంగరాజుల గోపీనాథ్, రాయదుర్గం లో కాంగ్రెస్ పార్టీ తరఫున చిన్నప్పయ్య తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బండి

## మీ పవిత్ర బంధం ఎందరికో ఆదర్శం కావాలి



**డి. హీరేహాల్, మేజర్ న్యూస్ :** పెళ్లి నూరేళ్ల పంటని మాంగల్య బంధంతో ఒకటైన మీ పవిత్ర బంధం కావాలి ఎందరికో ఆదర్శం అని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన దంపతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బండి క్రిష్టప్ప మండల పరిధిలోని నాగలాపురం, బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో ఆ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి పాల్గొన్నారు. హమాలి రామన్న వారి పెళ్లి పిలుపుమేరకు నాగలాపురం నాగలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొని వధూవరులు లక్ష్మీదేవి, శ్రీకాంత్ లను ఆశీర్వదించారు. అనంతరం శిరేకోళం వారి వివాహ ఆహ్వానం మేరకు ఉంతకల్లు గ్రామంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహంలో పాల్గొని నూతన వధూవరులు బి. ప్రియాంక, బి. తిప్పేస్వామిలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయా పెళ్లి కార్యక్రమంలో వధూవరులతో మాట్లాడుతూ మీ పెళ్లి జీవితం సుఖసంతోషాలతో సాగిపోవాలని మీ జీవన ప్రయాణంలో ఎలాంటి వడదొడుకులు, మనస్పర్థలకు తావివ్వకుండా మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉప కార్యదర్శి నారాయణస్వామి, సభ్యులు అజయ్ టైలర్ రఘు, హనుమంత రాయుడు, ధనుంజయ, నాగరాజు, మిత్రులు భీమరాజులు, బండి నాగరాజు తదితరులు ఉన్నారు.

# యర్రగుంటపల్లి గ్రామంలో వైసిపి నాయకులు ప్రచారం.



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని యర్రగుంటపల్లి గ్రామంలో వైసిపి నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా కడియాల జయరామిరెడ్డి, చౌడప్ప, సూర్యనారాయణ , కార్యకర్తలు కలిసి గ్రామంలో పర్యటిస్తూ ప్రజల యోగ క్షేమాలు ప్రజాసమస్యలగురించి అడిగి తెలుసుకొని జగనన్న చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించిరాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్థులను గెలిపిస్తే
# ప్రజలకు మెరుగైన పాలన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన ఇండి యా కూటమి సిపిఐ అనంతపురం అర్బన్ అసెంబ్లీ అభ్యర్థిగా సి జాఫర్ కు ఎన్నికల ప్రచారంలో భారీ ఎత్తున ప్రజలు మద్దతు పలుకుతున్నారు. సిపిఐ అభ్యర్థిగా జాఫర్ ఎన్నికల గుర్తు కంకి కొడవలి గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గురువారం స్థానిక రెండవ డివిజన్లో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ అభ్యర్థి జాఫర్ రెండో డివిజన్లో ఉన్న ప్రతి ఒక్కరిని కలిసి కాంగ్రెస్ పార్టీలో పొందపరిచిన మేనిఫెస్టో వివరాలను తెలియజేస్తూ కంకి కొడవలి గుర్తుకు తమ ఓటు ద్వారా అసెంబ్లీలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలన్నారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ అభ్యర్థి జాఫర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి రమణయ్య, అలిపిర జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, సంతోష్ కుమార్, రాజేష్, నగర కార్యవర్గ సభ్యులు కే. కృష్ణుడు, రజాక్, చాంద్ భాషా, వెల్లుట్ల నారాయణస్వామి, గాది లింగప్ప, బిందెల నారాయణస్వామి, జానకి, ఖాజా, శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయిస్వామి, సిపిఐ కల్పనా జోషి కాలనీ కార్యదర్శి ప్రసాద్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు జయలక్ష్మి, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు శ్రీనివాస్, చందు ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ,నాయకులు హరి, సమీర్, విశ్వ,వెంకటేష్, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో
## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు..

పుట్టపర్తి మేజర్ న్యూస్ : కొత్త చెరువు మండలం ఇరగంపల్లి కి చెందిన వేంకటేష్, కేశాపురం కు చెందిన హరినాథ్ రెడ్డి లు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. గురువారం పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరిన వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాలేక్కగారి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, పాల్గొన్నారు. కొండక మార్ల నుంచి టీడీపీలో చేరిన ఎద్దుల ప్రమోద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డీ ఓడి చెరువు మండలం కొండక మార్ల పంచాయతీకి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు ప్రమోద్ రెడ్డి తో పాటు ఎద్దుల మహేశ్వర్ రెడ్డి లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు.వీరికి మాజీ మంత్రి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## గర్భవతులకు అన్న ప్రసాదం పంపిణీ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశిస్సులతో ప్రతి వారం జరుపునట్లు గురువారం కూడా చిలమత్తూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నారాయణ సేవను నిర్వహించడం జరిగింది. ఈ సేవలో సుమారు 110మంది గర్భవతులకు వీరి సహాయకులు వైద్యం నిమిత్తం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారు పారిశుధ్య కార్మికులు మరియు బస్టాండు ఆవరణంలో వున్న వారికి అన్న ప్రసాదాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ వారం నారాయణ సేవకు చిలమత్తూరు లోని కెనరా బ్యాంకు ఉద్యోగి అయిన నాగరాజు వీరి వివాహ దినోత్సవం సందర్భంగా సేవకు సహాయసహకారాన్ని అందించారు. వీరి కుటుంబానికి మరియు సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శ్రీ సత్యసాయినాథుని ఆశిస్సులు ఎల్ల వేళలా వుండాలని శ్రీ సత్యసాయి సేవా సమితి కోరుచున్నామన్నారు. ఇక నుండి ప్రతి గురువారం నారాయణ సేవ జరుగునన్నారు.



# వైసీపీలోకి సిపిఐ రైతు సంఘం మండల నాయకుడు వెంకటరాముడు..

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన యువనేత ప్రణయ్ రెడ్డి..**



**కూడేరు, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు సిపిఐ రైతు సంఘం మండల నాయకులు ఎడమల వెంకటరాముడు తెలిపారు. గురువారం జోనల్ ఇంచార్జ్ యువనేత వై ప్రణయ్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ పార్టీలోకి చేరారు. యువనేత ప్రణయ్ రెడ్డి ఆహ్వానిస్తూ వైఎస్ఆర్సిపి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు, ఈయన వెంట వైయస్సార్ పార్టీ యువ నాయకులు బోయ శివ, బోయ మహేష్ వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ సందర్భంగా యడమల వెంకటరాముడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, నిరుపేద ప్రజల కోసం, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటికేప్రజల వద్దకే చేస్తున్నారని, ప్రతి ఒక్కటి ప్రభుత్వం ప్రజలకు నేరుగా వారి వారి అకౌంట్ నెంబర్లకు ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాలన్నీ ఏర్పాటు చేసిందన్నారు. త్వరలోనే తన ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసిపి పార్టీలో చేరుతాయి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ కోసం అహర్నిశలు కష్టపడి వారి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన నాయకులు బోయ శివ, బోయ మహేష్ పాల్గొన్నారు.

# కదిరి అభివృద్ధి చెందాలంటే కందికుంటను గెలిపించండి

**- మండల తెదేపా నాయకులు**



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కురు మామిడి పంచాయతీ నందు గురువారం పాయకట్టు, గొల్లపల్లి, పోతులూరి పల్లి, రెక్కమాను గ్రామాల నందు కదిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ను ఓటు వేసి గెలిపించా లని మండల కన్వీనర్ సీఎం కొండయ్య, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండల గ్రామస్థాయి నాయ కులు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి కూటమి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కు ఓటు వేసి గెలిపించాలని, అదేవిధంగా కూటమి ఆధ్వర్యంలో ప్రకటించినటు వంటి సూపర్ సిక్స్ పథకా లను ఓటర్లకు వివరించ డం జరిగింది. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరములుగా కదిరి నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కొరకే అండదండగా నిలిచిన ఏకైక వ్యక్తి కందికుంట వెంకటప్రసాద్ అని, ఇతర పార్టీలలో లాగా అభ్యర్థులను మారుస్తూ ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ అడిగే దుస్థితి కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి రాదని అత్యధిక మెజార్టీతో కందికుంట వెంకటప్రసాద్ ని గెలిపించాలని ఓటర్లను కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్,దొనికొండ ఆనంద్, మాజీ సర్పంచ్ కాకర్ల రవీందర్ రెడ్డి, అక్రమ్ భాష, యూనిస్ ,ఆసిఫ్,తాజుద్దీన్, బిజెపి నాయకుడు వెంకటేష్ నాయక్ ,రెక్కమాను లోకేష్, తెలుగు యువత రమేష్ బాబు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణ కోసం
# కరాటే నేర్చుకోవాలి..

కదిరి , మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని హరీష్ స్కూల్లో నిర్వ హించిన కియో జపాన్ షాటోకాన్ కరాటే డు అసోసియేషన్ ఇండి యా ఆధ్వర్యంలో నిర్వహించిన కరా టేబెల్ట్ ఎగ్జామినేషన్ కి నిర్వహించారు. కార్యక్ర మానికి అతిథిగా కరెస్పాండెంట్ కిరణ్ హాజరయ్యారు. విద్యార్థిని, విద్యార్థులు పంచెస్,కిక్స్, కథాస్ బ్రేకింగ్స్, అమ్మా యిలు ప్రత్యేకంగా చేసిన సెల్ఫ్ డిఫెన్స్ అబ్బురప రిచాయి. 12 మంది ఎల్లో బెల్ట్స్ ధృవీకరణ పత్రాన్ని, 7 మందికి ఆరెం జ్ బెడ్స్ ని ఎం.ఎస్ కిరణ్ చేతుల మీదుగా అందజే శారు. కరెస్పాండెడ్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకి కరాటే లాంటి ఆత్మరక్షణ కళ చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అక్బర్ అలీ, కోచ్ వసుంధర, రియా జ్, పవన్, హారిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు నర్సరీ, ఎల్కెజి, యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను సత్కరించి, మెమెంటోతో పాటు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని ప్రోత్సాహాన్ని ఇస్తాయని ముమ్మందు రాబోయే సంవత్సరాలలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని తెలియజేశారు. అనంతరం నిషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్ పరీక్షల్లో జాతీయస్థాయిలో 8వ ర్యాంకు సాధించిన డి సహితా చౌదరి, 9వ ర్యాంక్ సాధించిన ఆర్ అనూష, 16వ ర్యాంకు సాధించిన కెజె హరిణి కు యాజమాన్యం అభినందించి సత్కరించింది. ఈ కార్యక్రమంలోనే ఆర్డిటి సంస్థ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో ఒకటైన స్పందించు సహాయం అందించు కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం తరపున 26000 రూపాయల చెక్కు ను ఆర్డిటి సంస్థ చైర్మన్ తిప్పే స్వామికు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల ప్రచార సభకు జననీరాజనం

- రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధనలో వైకాపా విఫలం
- మధ్య నిషేధం చేస్తానన్న హామీని గాలికి వదిలేశారు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గత ఎన్నికలకు ముందు మధ్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత కల్తీ మద్యం తో ప్రజల ఆరోగ్యాలను చిదిమేస్తున్నారని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల మండిపడ్డారు. నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ పట్టణంలో గురువారం జరిగిన ఇండియా కూటమి ప్రచార సభలో వైఎస్ షర్మిల ప్రసంగించారు. ప్రచార సమావేశానికి మూడు గంటలు ఆలస్యంగా వచ్చిన పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు ప్రజలు నీరాజనాలు పలికారు. ఏపీ న్యాయ యాత్ర పేరుతో నిర్వహించిన కూటమి సమావేశానికి మహిళలు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రత్యేక హెూదా వస్తే రాష్ట్రానికి వందల్లో పరిశ్రమలు వచ్చేవని దీంతో నిరుద్యోగుల జీవితాలు మెరుగుపడేవని గుర్తు చేశారు.

ప్రత్యేక హెూదా సాధనలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రత్యేక హెూదా సాధ్యమని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్ర విభజన హామీలు సాధించకపోవడం ఆయన చేతకానితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. దివంగత వైఎస్ఆర్ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టును 90% పూర్తి చేయగా, జగన్ అధికారంలోకి రాగానే కనీసం పది శాతం కూడా పూర్తి చేయలేకపోయారని గుర్తు చేశారు. ఐదేళ్ల కిందట ఎంతమంది బిడ్డలు ఉంటే అందరికీ అమ్మ ఒడి కింద రూ.15వేలు వస్తుందని జగన్ చెప్పారని, అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం ఒక బిడ్డకు మాత్రమే అమ్మబడి డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ చేయడం వారిని మోసగించడం కాదా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ గాలికి వదిలేసారని, ఎన్నికల ముందు దగా డిఎస్సి ప్రకటించి నిరుద్యోగులను మోసగించారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి రూ 5 లక్షల తో పక్కా గృహం కట్టిస్తామని భరోసా కల్పించారు. వృద్ధులకు, వితంతువులకు రూ 4 వేలు, దివ్యాంగులకు రూ.6000లు పింఛను వారి ఖాతాలోనే జమ చేస్తామని వైఎస్ షర్మిల చెప్పారు. మహిళలకు నెలకు రూ 8,500 లు చొప్పున ఏడాదికి రూ లక్ష ఇస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. వైకాపా ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్ వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారని , రైతుల సంక్షేమం కోసం మూడు వేల కోట్ల నిధులు ధరల స్థిరీకరణ లో భాగంగా బడ్జెట్లో కేటాయిస్తానని రైతులను మోసగించినట్లు విమర్శించారు. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన ను ముఖ్యమంత్రి జగన్ తుంగలోకి తొక్కి, రాష్ట్రంలో ఇసుక, మద్యం, మట్టి దందా కొనసాగిస్తూ రాష్ట్రాన్ని గంజాయికి కేంద్రంగా మార్చేశారని వైఎస్ షర్మిల విమర్శించారు.

రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కొనసాగాలంటే ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిఖిల్ నాథ్ రెడ్డి, సోనియా శీన, అబ్బాస్, ఇంద్రావతి సుధాకర్, శ్రీకాంత్ వర్మ, పోసా రాము, ఖాన్, సిపిఐ నాయకులు మల్లికార్జున, సుల్తాన్, చెన్న రాయుడు, సిపిఎం నాయకులు విరుపాక్షి, మధుసూదన్, పాల్గొన్నారు.

## వాలంటీర్లు రాజీనామా..



కదిరి, మేజర్ న్యూస్ :మేము సైతం జగనన్నను మరొకసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి అంటూ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి, ఎంపీగా బోయ శాంతమ్మ ను గెలిపించుకోవడానికి అంటూ స్వచ్ఛందంగా వాలంటీర్లు రాజీనామా చేయడం జరిగింది. తలుపుల మండలం ఉడమలకుర్తి గ్రామ సర్పంచ్ అనూష, గ్రామ పెద్దలు బ్రహ్మానంద రెడ్డి, సరళ మనోహర్ రెడ్డి, వెంకటపతి నాయుడు, ఐ వెంకటకృష్ణారెడ్డి , తలుపుల ఎంపిపి రఫీ నాయక్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కి వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. రాజీనామా చేసిన వారిలో కొక్కంటి వెంకటరమణ, బొగ్గిటి శోభారాణి, బాబాజీ, శ్రీహరి, ఆర్. వనజ, శ్యామల, ఈడగొట్టు మునేష్ ఉన్నారు.

## రైతు పూరి గుడిసె కాలి ఎద్దు మృతి..

పెద్దవడుగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని రామగిరి ఎగువతండా గ్రామంలో గురువారం తెల్లవారుజామున లక్ష్మక్క, తాక్రే నాయక్ పూరి గుడిసె విద్యుద్ఘాతానికి దగ్ధమైంది. ఈ ఘటనలో ఎద్దు, మూడు మేకలు, స్ప్రింక్లర్లు, పైపులు, వంట సామాగ్రి, దస్తులు, ధాన్యం కాలి బూడి దైనట్లు బాధితుడు తాక్రే నాయక్ వాపోయారు. ఈ సంఘటనతో రూ.3లక్షలు నష్టం వాటిల్లినట్లు వాపోయారు. విషయం తెలుసుకున్న ఆదే గ్రామానికి చెందిన డిప్యూటీ కలెక్టర్ ఆర్ కృష్ణానాయక్ తమ్ముడు ఆర్ రమేష్ నాయక్ రూ. 5వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వద్దే ఆనం ద్బాబు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుదర్శన్ బాబు, నాయ కులు వద్దే రంగన్న, మల్లికార్జున, దేవల నాయక్, రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.



# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు బ్రహ్మరథం

- ఎన్నికల ప్రచారంలో కదిలి వస్తున్న గ్రామస్తులు - ఇంటింటా తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన
- ప్రభుత్వం రాగానే రాజమోల్లపల్లి తండాలో 30 కుటుం బాల వారికి న్యాయం చేస్తాం..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విస్తృ తంగా ఎన్నికల ప్రచారం చేపడుతు న్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తం గా ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నల్లచెరువు మం డలంలోని రాజమో ల్లపల్లి, రాజమోల్లపల్లి తండా, పోలేవాండ్ల పల్లి, పులకుంట పల్లి, బాలేపల్లి తండా, పీ.కొత్తపల్లి లో టీడీపీ శ్రేణులతో కలిసి ఆయ న ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కూటమి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృ తంగా వివరిస్తూ ముం దుకు సాగారు.ఎన్నికల ప్రచారంలో స్వచ్ఛందం గా ఆయా గ్రామస్తులు కదిలి వస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంటకు అడుగడు గునా అపూర్వ స్వాగ తం పలుకుతూ ఓటర్లు బ్రహ్మరథం పడుతు న్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో తీవ్రంగా నష్టపోయామని ఆయా గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తప రిచారు. ఎన్నికల్లో ఓటుతో వైసిపికి గట్టిగా బుద్ధి చెబుతామని ఓటర్లు శపథం చేశారు. అనంతరం రాజమో ల్లపల్లి తండా లో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాజ మోల్లపల్లి తండాలో ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించిన ఒకటిన్నర ఎకరా ప్రభుత్వ భూమిని సొంత భూమిగా చూపిస్తూ జిల్లా పంచా యతీ సభ్యునితో కలిసి బాలేపల్లి తండా సర్పంచ్ అమ్మేశారని, తహసిల్దార్ కార్యాల యంలో రికార్డులు మాయం చేశారని ఆరోపించారు. దౌర్జన్యప రులకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఇండ్ల స్థలాలు పోగొట్టుకున్న 30 కుటుంబాలకు తిరిగి అప్పగించే బాధ్యత తీసుకుంటాన న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ రాజశేఖర్, మండలంలోని నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కందికుంట సమక్షంలో భారీగా టిడిపిలోకి చేరిక

నల్లచెరువు మండలంలోని రాజమొల్లపల్లి తాండ, బాలేపల్లి ఎగువ ,దిగువ తండాలో ఎస్టీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలోకి చేరారు. కందికుంట వెంకటప్రసాద్ పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.

# నేడు ఓటు అవగాహనపై బైక్ ర్యాలీ..

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: పట్టణంలో ఓటర్లకు అవగాహన కోసం శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ షేక్షావలి పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు తహసీల్దార్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా నిర్వహిం చడం జరుగు తుందన్నారు. ఈ ర్యాలీకి ఓటర్లు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.



# ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయం

**– ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**

ఓబులదేవరచెరువు: మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నాడని ఆయనకు రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన బాధ్యత ప్రజలపై ఉందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇనగ లూరు, గాజుకుంట పల్లి, బోడెద్దుల వారి పల్లి, రామిరెడ్డిపల్లి, శెట్టివారిపల్లి గ్రామాల్లో ఎంఎల్ఏ ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే దు ద్దుకుంట వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ ఓటర్లను చైతన్య పరుస్తూ, పారదర్శ కంగా పథకాలు అంది స్తున్న ప్రభుత్వానికి రెండోసారి అధికారం ఇవ్వాలని అభ్యర్థించా రు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందరిని ఆప్యాయ తగా, పలకరిస్తూ ఎన్నికల ప్రచారం ముందుకు సాగింది. అంతకుముందు నాయకు లు, కార్యక ర్తలు ఇనగలూరులో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజు నాయు డు, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చిట్వేల్ బాబా ఫక్రుద్దీన్, జడ్పి టిసి దామోదర్ రెడ్డి, ఎంపీపీ పర్వీన్, షామీ ర్ భాష, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెల్డింగ్ భాష కోళ్ల కృష్ణారెడ్డి, రామస్వామి రెడ్డి, ఇదే భాస్కర్ రెడ్డి, జగన్మో హన్ చౌదరి, రామ సుబ్బారెడ్డి, రామచంద్ర రెడ్డి, వెంకటరెడ్డి, మహబూబ్ బాషా, లక్ష్మిరెడ్డి, రామంజి, లక్ష్మీనారా యణ, ఇమామ్ సబ్, బైపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర, ప్రభాకర్ నాయుడు, బైరిశెట్టి, అంజనప్ప భాస్కర, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ కష్టాలు తెలిసినవాణ్ణి.. మీ సేవకుడిగా పని చేస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



**అగలి మేజర్ న్యూస్:** నేను దినసరి కూలీ చేసే వాడిని మీ కష్టాలు నాకు బాగా తెలుసు నిత్యం మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తానని మీ యొక్క ఓటుతో నన్ను ఆశీర్వదించాలని మడకశిర వైయస్సార్సీపీ కాంగ్రెస్ అభ్యర్థి ఈరలక్కప్ప ప్రజలను కోరారు మండల పరిధిలోని హల్లికెర గ్రామంలో గురువారం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. హల్లికె ర, లక్ష్మీపురం, గొల్ల హట్టి,బీ రనపల్లి, ముత్తేప ల్లి, దొక్కల పల్లి,గ్యారగొండనపల్లి, నరసాంభూది, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హల్లికె ర గ్రామం లో సర్పంచ్ ముద్ద రాజు మాట్లాడుతూ తమ గ్రామానికి దశాబ్ద కాలంగా రోడ్డు, ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని,తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని,చెరువులను కృష్ణ నీటితో నింపాలని, ఇంకనూ వైఎస్ఆర్ చేయూత డబ్బులు జమ కాలేదని ఈరలక్కప్పకు విన్నవించారు. మా ఊరి సమస్యలను తీరిస్తే రిజర్వేషన్ ఉన్నన్నాళ్లు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని సర్పంచ్ తెలిపారు. మా పార్టీ అధికారం లోకి రాగానే మీ సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు ఈరలక్క ప్ప హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ గాయత్రీ హేమంత్ రాజు, కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి,సర్పంచులు ముద్ద రాజు, శివకుమార్, హనుమంతరాయప్ప, సరస్వతి వెంకటస్వామి, ఎంపీటీసీలు నటరాజ్, సతీష్,కదిరేపల్లి మంజునాథ్, గిరీష్ గౌడ, మైలారప్ప, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.